విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాదాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 25 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | 8 బుధవారం మే 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE -25 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 8 WEDNESDAY MAY 2024 | PAGES : 8 | Rs :2-00


## వైసీపీ విజయాన్ని ఆపలేరు.. జూన్ 4నుంచి విశాఖ నుంచే పాలన



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కుతంత్రాలతో సంక్షేమ పథకాలను ఆపగలరు కానీ, వైసీపీ విజయాన్ని ఎవరు ఆపలేరని వైయస్ జగన్మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురంలో భారీ బహిరంగ సభలో మాట్లాడిన సీఎం జగన్ విశాఖను ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్ గా చేస్తామని, ఈసారి ఎన్నికల్లో విజయం సాధించి విశాఖ నుండి ప్రమాణస్వీకారం చేస్తానన్నారు. ఉద్దానం సమస్యను పరిష్కరించామని, కిడ్నీ ఆసుపత్రి, రీసర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేశామని, మూడు జిల్లాలను, ఆరు జిల్లాలుగా చేసి అభివృద్ధికి దోహదం చేశామన్నారు వైయస్ జగన్. ఏపీలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందకుండా చంద్రబాబు కుట్రలు చేస్తున్నాడని మండిపడిన జగన్, ఢిల్లీ వాళ్లతో కలిసి ప్రభుత్వాన్ని ఇబ్బంది పెట్టాలని చూస్తున్నారని పేర్కొన్నారు. బటన్లు నొక్కిన సొమ్ము పేదలకు అందకుండా కుట్రలు చేస్తున్నారని, ఏం చేసినా మా విజయాన్ని ఆపలేరని తేల్చి చెప్పారు. 59 నెలల్లో రాష్ట్రంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చామని, అక్క చెల్లెళ్లకు రెండు లక్షల 70 వేల కోట్ల రూపాయలు ఇప్పటివరకు నేరుగా అందించామని, మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్, బైబిల్ గా భావించామని పేర్కొన్నారు. మేనిఫెస్టోలోని హామీలను 99 శాతం అమలు చేశామన్నారు. జగన్, తమ హయాంలో విద్యార్థుల కోసం అందించిన విద్యా కానుక, గోరుముద్ద, అమ్మబడి, జగనన్న విద్యా దీవెన, వసతి దీవెన పథకాలను గురించి వివరించారు. విద్యారంగంలో మేము చేసిన అభివృద్ధి బాబు హయాంలో సాధ్యమైందా చెప్పాలని ప్రశ్నించారు. మహిళలకు, రైతులకు వైసిపి పాలనలో అందిన సంక్షేమం, చంద్రబాబు పాలనలో అందిందా చెప్పాలన్నారు. జూన్ 4వ తేదీన మీ బిడ్డ అధికారంలోకి వస్తాడని, అధికారంలోకి వచ్చిన వెంటనే నిలిపివేసిన అన్ని పథకాలను మళ్లీ అందిస్తామని పేర్కొన్నారు. చంద్రబాబు దగ్గర ప్రజలను దోచేసిన డబ్బు చాలా ఉందని, ఆ డబ్బును ఇస్తే తీసుకోవాలని, కానీ ఓటేసే ముందు ఆలోచించాలని జగన్ పేర్కొన్నారు. మీరు వేసే ఓట్లతో ఢిల్లీ పీఠం కదలాలని, బాబుకు మీరంతా గట్టిగా బుద్ధి చెప్పాలన్నారు వైయస్ జగన్.

## ఏపీలో పథకాలకు బ్రేక్ పై హైకోర్టు కీలక ఆదేశాలు..



అమరావతి: ఏపీలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో వైసీపీ సర్కార్ సంక్షేమ పథకాల లబ్దిదారులకు నిధుల్నివారి ఖాతాల్లో జమ చేయకుండా ఈసీ ఆదేశాలు ఇవ్వడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ పై ఇవాళ హైకోర్టులో లంచ్ మోషన్ విచారణ జరిగింది. ఈసీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతూ మహిళా సంఘాలు దాఖలు చేసిన పిటిషన్ పై విచారణ సందర్భంగా హైకోర్టు ఈసీ అభిప్రాయం కోరింది. అలాగే రాష్ట్ర ప్రభుత్వం తన అభిప్రాయం ఈసీకి చెప్పాలని కూడా సూచించింది. ఇప్పటికే రాష్ట్రంలో కొనసాగుతున్న పథకాలను ఎన్నికల కోడ్ పేరుతో నిలిపేయడం సరికాదని హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది వాదనలు వినిపించారు. మే నెలలో విడుదల చేయాల్సిన నిధుల్ని నిలిపేయడం వల్ల అవి మురిగిపోయే ప్రమాదం ఉందని తెలిపారు. అయితే ఎన్నికల సంఘం మాత్రం ఇప్పుడే నిధుల విడుదల ఎందుకన్న ప్రశ్నకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి సరైన సమాధానం రాలేదని హైకోర్టుకు తెలిపింది. దీనిపై స్పందించిన హైకోర్టు.. మే చివరకు అంటే చాలా రోజుల సమయం మిగిలి ఉంది కదా అని అడిగింది. అలాగే ఈసీ కూడా తాము పథకాల విడుదలను నిలిపేయాలని చెప్పలేదని, కేవలం ఎన్నికల పోలింగ్ ముగిసేవరకూ వాయిదా వేయమని మాత్రమే చెప్పినట్లు హైకోర్టుకు వివరించింది. ఈ నేపథ్యంలో ఈసీ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పి ఆ తర్వాత వెలువడే నిర్ణయంపై అభ్యంతరాలు ఉంటే కోర్టును ఆశ్రయించాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. అలాగే ఈ పిటిషన్ పై విచారణను ఎల్లుండి వరకూ అంటే గురువారం వరకూ వాయిదా వేసింది.

## వైసీపీ రెబల్స్ పై మంత్రి రోజా ఘాటువ్యాఖ్యలు



అమరావతి: సార్వత్రిక ఎన్నికల వేళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సరికొత్త రాజకీయ సమీకరణాలు చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా చిత్తూరు జిల్లాలో మంత్రి రోజా పోటీ చేస్తున్న నగరి నియోజకవర్గంలో రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి. ఇటీవల వైసీపీకి గుడ్ బై చెప్పి, రోజాపై సంచలన ఆరోపణలు చేసిన అసంతృప్త నాయకులు, తాజాగా ప్రెస్ మీట్ పెట్టి మంత్రి రోజా తీరుపై ధ్వజమెత్తారు. వీరు నిర్వహించిన మీడియా సమావేశానికి టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ కూడా హాజరు కావడంతో వారు టీడీపీకి మద్దతు ఇస్తున్నట్లుగా తెలుస్తుంది. ఇక ఇదే క్రమంలో మంత్రి రోజా నగరి నియోజకవర్గంలో వైసీపీకి తలనొప్పిగా మారిన రెబల్స్ పైన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనను ఓడించడానికి అందరూ ఏకమయ్యారు అని పేర్కొన్న మంత్రి రోజా ఎంతమంది ఒకటైన పందులు పందులే సింహం సింహమే అన్నారు. ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన రోజా జగనన్న బాగుంటేనే మనం బాగుంటాం, మన కుటుంబాలు బాగుంటాయని పేర్కొన్నారు. నగరి నియోజకవర్గంలో అన్ని పదవులు అనుభవించి, క్వారీలలో అక్రమంగా సంపాదించుకుని, కొందరు నేతలు తనను వెన్నుపోటు పొడిచి టిడిపి చెంతకు చేరారని రోజా విమర్శించారు. నన్ను ఓడించడం కోసం నగరి టిడిపి అభ్యర్థి గాలి భాను ప్రకాష్ ను గెలిపించడానికి తిరుగుతున్నారని రోజా మండిపడ్డారు. వెన్నుపోటు దారులకు బుద్ధి చెప్పాలని ప్రజలను కోరిన రోజా మీకు మంచి చేసిన తనను గెలిపించాలని నగరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇక నగరిలో విజయం సాధించడం కోసం రోజా తీవ్రంగా శ్రమిస్తున్నారు.

## వివేకా హత్య.. రూ.40కోట్లు చేతులు మారినట్లు ఆధారాలు

కడప: వివేకా హత్య కేసు లో సాక్ష్యాలు తుడిచే స్తుంటే ఎంపీ అవినాష్‌రెడ్డి ఎందుకు మౌనం వహించారని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా వైఎస్సార్ జిల్లా కమలాపురంలో నిర్వహించిన సభలో ఆమె మాట్లాడారు. "వివేకా హత్య జరిగిన రోజు ఎవరు చంపారో మాకు కూడా తెలియదు. సీబీఐ సాక్ష్యాలు, ఆధారాలను సేకరించాకే అవినాష్ హస్తం ఉందని తెలిసింది. ఆయన ఎవరెవరితో మాట్లాడారో ఫోన్ రికార్డులు స్పష్టం చేశాయి. అవినాష్ అమాయకుడని సీఎం జగన్, ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి చెబుతున్నారు. వాళ్లను అమాయకులంటే ఎవరైనా నమ్ముతారా? రూ.40 కోట్లు చేతులు మారినట్లు ఆధారాలున్నాయి.

## నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవ్: సీఈవో



విజయవాడ: ప్రభుత్వం ఇచ్చే పథకాలేవీ ఆపాలని ఎన్నికల సంఘం ఆదేశాలివ్వలేదని, కొంతకాలం తర్వాత ఇవ్వాలని చెప్పిందని ఏపీ ఎన్నికల ప్రధానాధికారి (సీఈవో) ముకేశ్‌కుమార్ మీనా స్పష్టం చేశారు. ఎన్నికల విధుల్లో ఉన్న ప్రతి ఒక్కరికీ ఓటు వేసే అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు. ఉద్యోగులు జాగ్రత్తగా ఉండాలని.. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. విజయవాడలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ సుమారు 70 శాతం పూర్తయిందని సీఈవో చెప్పారు. అవసరమైతే 9వ తేదీ వరకు అవకాశం కల్పిస్తామన్నారు. సొంత నియోజకవర్గాల పరిధిలోనే ఉద్యోగులు ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ కోసం మొత్తం 4.30లక్షల మంది దరఖాస్తు చేసుకోగా. 3.30లక్షల మంది వినియోగించుకున్నారని తెలిపారు. కొన్నిచోట్ల 12-డి ఫారాలు అందడంలో జాప్యం జరిగిందన్నారు. ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు మంగళవారం, బుధవారం ఓటు వేయవచ్చన్నారు. సెక్యూరిటీ డ్యూటీకి వెళ్లిన వారికి ఈనెల 9న కూడా అవకాశం కల్పించినట్టు చెప్పారు. ఇప్పటికే 20 రోజుల సమయం ఇచ్చామని, జూన్ 3 వరకు పోస్టల్ బ్యాలెట్ గడువు పొడిగించడం కష్టమన్నారు. కొన్ని ఫెసిలిటేషన్ సెంటర్ల వద్ద ఓటర్లకు డిజిటల్ పేమెంట్ చేస్తూ.. ప్రలోభ పెడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందన్నారు. దీనిపై విచారణ చేపడుతున్నామని, తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలింగ్ సందర్భంగా అక్రమాలకు పాల్పడిన కానిస్టేబుల్‌ను సస్పెండ్ చేసినట్టు తెలిపారు. నేతలకు సెక్యూరిటీగా ఉన్న సిబ్బంది, ప్రధాని బందోబస్తులో ఉన్న వాళ్లకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకునేలా వెసులుబాటు కల్పిస్తున్నామన్నారు. పల్నాడులో హెూలో గ్రామ్ ద్వారా ఓటర్లను ప్రలోభ పెడుతున్నారని, పల్నాడు ఎపిసోడ్‌పై విచారణ జరుపుతున్నట్టు ముకేశ్ కుమార్ మీనా తెలిపారు. కొన్ని పథకాలకు నిధుల విడుదలపై కేంద్ర ఎన్నికల సంఘం వివరాలు కోరిందన్నారు. వాటిపై ఆయా శాఖలను వివరణ అడిగినట్లు చెప్పారు.

## కూటమి అభ్యర్థులను గెలిపిస్తేనే రాష్ట్రాభివృద్ధి: నారా రోహిత్



చెరుకుపల్లి: ఏపీ ప్రజలంతా కూటమి అభ్యర్థులకు ఓటు వేసి, రాష్ట్రంలో రాక్షస పాలనను అంతం చేయాలని సినీ నటుడు నారా రోహిత్ అన్నారు. బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం పరిధిలోని చెరుకుపల్లి మండలంలో కూటమి అభ్యర్థి అనగాని సత్యప్రసాద్‌తో కలిసి నారా రోహిత్, హాస్యనటుడు రఘు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రాభివృద్ధి బాధ్యతలను చంద్రబాబు నాయుడు తీసుకుంటారని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఆయన ఎంతో అభివృద్ధి చేశారని గుర్తు చేశారు. యువత భవిష్యత్ బాగుండాలన్నా.. వలసలు ఆగాలన్నా కూటమి ప్రభుత్వం రావాలన్నారు. పవన్ సినిమాలో 'లాస్ట్ పంచ్ మనదైతే ఆ కిక్కే వేరప్పా' అన్నట్లు ప్రజలందరి ఓటు పంచ్‌తో ఫ్యాన్ రెక్కలు తెగిపడాలన్నారు. కూటమి అభ్యర్థులను గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసుకుందామని పిలుపునిచ్చారు. హాస్య నటుడు రఘు మాట్లాడుతూ.. వారసత్వంగా వచ్చిన ఆస్తులపై జగన్ ఫొటో ఎందుకని ప్రశ్నించారు. మన భూమి మీద జగన్ హక్కు ఏంటని మండిపడ్డారు. యువతకు కావాల్సింది ఉద్యోగాలనీ, చేపలు, గొర్రెలు పెంచుకోవడం కాదన్నారు. కంపెనీలు వస్తే యువతకు ఉద్యోగాలు వచ్చి అభివృద్ధి జరుగుతుందన్నారు. ఇంట్లో కూర్చొని బటన్ నొక్కితే అభివృద్ధి సాధ్యమవుతుందా? అని నిలదీశారు. తాజా ఎన్నికల్లో కూటమిని గెలిపిస్తే ప్రజలందరి భవిష్యత్ బాగుంటుందని చెప్పారు.

## ప్రజల నమ్మకాన్ని కోల్పోతే.. ఇంకేం మిగలదు



దిల్లీ: పశ్చిమ బెంగాల్ రాజకీయాలను కుదిపేసిన ఉపాధ్యాయ నియామక కుంభకోణం వ్యవహా రంపై సుప్రీంకోర్టు మంగళవారం విచారణ జరిపింది. ఈ సందర్భంగా బెంగాల్ ప్రభుత్వానికి కఠిన ప్రశ్నలు సంధించింది. ఎంపిక ప్రక్రియ అంశం కోర్టులో ఉండగానే కొత్త పోస్టులు సృష్టించి నియామకాలు ఎలా చేపట్టారని ప్రశ్నించింది. వ్యవస్థపై ప్రజలు నమ్మకాన్ని కోల్పోతే.. ఆ పరిస్థితిని ఎలా ఎదుర్కొంటారని ఆగ్రహించింది. బెంగాల్‌లో 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక ప్రక్రియ చెల్లదని ఇటీవల కలకత్తా హైకోర్టు కీలక తీర్పు వెలువరించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే 25,743 మంది టీచర్లు, నాన్‌టీచింగ్ సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం తరఫున పలు పిటిషన్లు దాఖలయ్యాయి. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని ధర్మాసనం నేడు విచారణ జరిపింది. ఈసందర్భంగా దీదీ సర్కారు తీరుపై అసహనం వ్యక్తం చేసింది. "ఇది వ్యవస్థీకృత మోసమే. ప్రస్తుతం ప్రభుత్వ ఉద్యోగాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇలాంటి సమయంలో ప్రభుత్వ ఉద్యోగుల నియామకాల్లో అవకతవకలు జరిగితే.. వ్యవస్థలో ఇంకేం మిగులుతుంది? వ్యవస్థపై ప్రజలు విశ్వాసాన్ని కోల్పోతే దాన్ని మీరు ఎలా ఎదుర్కొంటారు? ప్రజల నమ్మకం పోతే ఇంకేం మిగలదు" అని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఈసందర్భంగా నియామక ప్రక్రియకు సంబంధించిన డేటాను ఎందుకు భద్రపర్చలేదంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని నిలదీసింది. "ఆ డేటా ఉందా, లేదా? నియామక ప్రక్రియకు సంబంధించిన అన్ని పత్రాలను డిజిటల్ రూపంలో భద్రపర్చడం స్కూల్ సర్వీస్ కమిషన్ బాధ్యత" అని గుర్తుచేసింది. ప్రభుత్వ ప్రాయోజిత, ఎయిడెడ్ పాఠశాలల్లో 9 నుంచి 12 తరగతులకు ఉపాధ్యాయులతో పాటు గ్రూప్ సి, గ్రూప్ డి స్టాఫ్ సిబ్బంది నియామకాల కోసం 2016లో బెంగాల్ సర్కారు రాష్ట్రస్థాయి సెలక్షన్ పరీక్ష నిర్వహించింది. 24,650 ఖాళీల భర్తీ కోసం చేపట్టిన ఈ రిక్రూట్‌మెంట్ పరీక్షకు 23 లక్షల మందికి పైగా హాజరయ్యారు. ఇందులో అవకతవకలు జరిగినట్లు అప్పట్లోనే ఆరోపణలు రాగా.. ఈ వ్యవహారం కోర్టుకు చేరింది. ఆ అంశం పెండింగ్‌లో ఉండగానే.. ఇందులో ఎంపిక ప్రక్రియను చేపట్టి 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. ఖాళీల కంటే అదనంగా కొంతమందిని నియమించడంపై వివాదాస్ప దమైంది. ఈ క్రమంలోనే నాటి నియామక ప్రక్రియను రద్దు చేస్తూ హైకోర్టు తీర్పునిచ్చింది.

## పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వాటా ఎంత?: చంద్రబాబు



పుంగనూరు: పాపాల పెద్దిరెడ్డిని రాజకీయంగా భూ స్థాపితం చేస్తామని తెదేపా అధినేత చంద్రబాబు హెచ్చరించారు. చిత్తూరు జిల్లా పుంగనూరులో నిర్వహించిన ప్రజాగళం సభలో ఆయన ప్రసంగించారు. మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అక్రమాలను ప్రజలకు వివరించారు. పుంగనూరు ప్రజలకు ఇవాళే స్వాతంత్ర్యం వచ్చిందని వ్యాఖ్యానించారు. "నల్లారి కుటుంబానికి ప్రజల్లో మంచి గుర్తింపు ఉంది. కిరణ్‌కుమార్‌రెడ్డికి, పాపాల పెద్దిరెడ్డికి అసలు పోలిక ఉందా? అతన్ని రాజకీయంగా భూ స్థాపితం చేసే వ్యక్తి చల్లా బాబు. కిరణ్ కుమార్‌రెడ్డి ఎంపీ అయితే.. పెద్దిరెడ్డికి నిద్ర పట్టదు. అతని ఆధిపత్యానికి కిరణ్ కుమార్‌రెడ్డి చెక్ పెడతారు. మామిడి కాయల కొనుగోలులో కూడా కమీషన్లు కొట్టేశారు. ఇసుక, మద్యం వ్యాపారం మొత్తం పెద్దిరెడ్డి కుటుంబానిదే. ఆ కుటుంబమంతా అవినీతి చేసి రూ.30వేల కోట్లు కొట్టేశారు. అక్రమ కేసులు పెట్టించి ప్రజలను వేధించారు. అంగళ్లులో తెలుగుదేశం కార్యకర్తలపై దాడి చేసి.. నాతో పాటు 400 మంది కార్యకర్తలపై అక్రమ కేసులు పెట్టారు. మా కార్యకర్తలు ఎంత బాధపడ్డారో దానికి తగిన మూల్యం చెల్లిస్తాం. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక బాదుడే బాదుడు. మద్యం ధరలు, కరెంటు ఛార్జీలు, పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. చివరికి చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి జగన్. 2019లో కోడికత్తి డ్రామా, ఇప్పుడు గులకరాయి నాటకం ఆడుతున్నారు. మద్యపాన నిషేధం అన్నారు. ప్రభుత్వమే మద్యం అమ్మే పరిస్థితి వచ్చింది. పెంచిన మద్యం ధరల్లో జగన్, పెద్దిరెడ్డి వాటా ఎంత? అవినీతి సొమ్మును కక్కించి జూన్ 4 తర్వాత పేదలకు పంచుతాం" చంద్రబాబు ప్రకటించారు.

**పెద్దిరెడ్డిని ఇంటికి పంపాల్సిందే: కిరణ్ కుమార్‌రెడ్డి**

మాజీ సీఎం, రాజంపేట కూటమి ఎంపీ అభ్యర్థి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ..పుంగనూరులో పెద్దిరెడ్డిని ఇంటికి పంపాల్సిందేనని పిలుపునిచ్చారు. "డీసీసీ పదవి కోసం నా కాళ్లు పట్టుకున్న వ్యక్తి పెద్దిరెడ్డి. చంద్రబాబు రోడ్లు మంజూరు చేస్తే.. పెద్దిరెడ్డి కమీషన్లు తీసుకున్నారు. ప్రజల నుంచి కూడా కమీషన్లు తీసుకునే వ్యక్తికి ఓటు వేస్తారా? మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎయిడ్స్ కంటే ప్రమాదకరం. ఆయన ఇచ్చిన డబ్బులు తీసుకొని మోసపోవద్దు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కెమెరాలు ఉంటాయి. ప్రజలు ధైర్యంగా ఓటు వేయాలి" అని విజ్ఞప్తి చేశారు.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## ఈవీఎం వివాదం చల్లారేనా!

సార్వత్రిక ఎన్నికల రెండో దశ కూడా పూర్తికావస్తుండగా శుక్రవారం సర్వోన్నత న్యాయస్థానం ఈవీఎంల వినియోగంపై వచ్చిన వ్యాజ్యాలను తోసిపుచ్చింది. విపక్షాలను విమర్శించటానికీ, ఆరోపణలు సంధించటానికీ వచ్చే ఏ అవకాశాన్నీ వదులుకోని ప్రధాని నరేంద్ర మోదీ.ఇంకా అయిదు దశల పోలింగ్ జరగాల్సిన తరుణంలో మౌనంగా ఎందుకుంటారు? అందుకే కాంగ్రెస్ నాయకత్వంలోని విపక్షాలకు ఈ తీర్పు చెంపపెట్టన్నారు. ఈవీఎంలపై సందేహాలు రేకెత్తించిన పాపానికి క్షమాపణలు చెప్పాలని కూడా మోదీ డిమాండ్ చేశారు. దేన్నయినా సందేహించటం దానికదే పాపం కాదు. పాపమే అనుకుంటే బీజేపీ, కాంగ్రెస్ సహా దాదాపు అందరికందరూ ఆ పాపం చేసినవారే.ఒకటి రెండు పార్టీలు మినహాయిస్తే పరాజితుల ప్రథమ కోపం ఎప్పుడూ ఈవీఎంలపైనే. వరసగా 2004, 2009 ఎన్నికల్లో ఓటమి ఎదురైనప్పుడు బీజేపీ ఈవీఎంలనే తప్పుబట్టింది. 2012 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పుడు కాంగ్రెస్ కూడా ఆ పనే చేసింది. హ్యాకర్ల ద్వారా ఈవీఎంల సోర్స్ కోడ్ మార్చి అకాలీదళ్ తమ విజయాన్ని దొంగిలించిందని ఆరోపించింది. ఇక యూటర్న్‌ల సిద్ధ హస్తుడైన తెలుగుదేశం అధినేత చంద్రబాబుకైతే ఇలాంటి ఆరోపణలు మంచినీళ్లప్రాయం.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2004, 2009 అసెంబ్లీ ఎన్నికల్లో ఓడినప్పుడు ఈవీఎంలపైనే ఆయన ఆగ్రహం. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో నెగ్గినప్పుడు మాత్రం చప్పుడు చేయలేదు. మళ్లీ 2019 అసెంబ్లీ ఎన్నికల ఫలితాలొచ్చాక ఈవీఎంలపై వీరంగం వేశారు. మధ్యలో ఈవీఎంలు దొంగిలించిన నేరారోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తితో మీడియా సమావేశం ఏర్పాటు చేయించి వాటిని తారుమారు చేయొచ్చని చూపించే ప్రయత్నం చేసింది కూడా చంద్రబాబే. మళ్లీ ఎన్‌డీఏ పంచన చేరినందువల్ల ఈవీఎంల వివాదంపై ఇప్పుడాయన కిక్కురుమనటం లేదు.ఇతరుల మాటెలావున్నా ప్రస్తుతం ఈవీఎంల వినియోగాన్ని సవాలు చేసిన సంస్థల్లో విశ్వసనీయతగల అసోసియేషన్ ఫర్ డెమాక్రటిక్ రిఫార్మ్స్(ఏడీఆర్) సంస్థ కూడా వుంది. కనుక ఈవీఎంలను సందేహించటం స్వప్రయోజనాల కోసమేనని భావించలేం. అదో పెద్ద నేరంగా పరిగణించలేం. అలాగని పేపర్ బ్యాలెట్ విధానం సవ్యంగా సాగిందా? పోలింగ్ బూత్‌లు చేజిక్కించుకుని, బ్యాలెట్ పేపర్లు గుంజుకుని తమ గుర్తుపై ముద్రలు వేసుకుని పెత్తందారులు చెలరేగిపోలేదా? రిగ్గింగ్ ఆరోపణలు వచ్చినప్పుడల్లా ఎన్నిసార్లు రీపోలింగ్ జరపక తప్పలేదు! ఈవీఎంల వల్ల ఈ జాడ్యం ఎంతో కొంత కట్టడి అయింది. నిమిషానికి కేవలం అయిదు ఓట్లు మాత్రమే వాటిల్లో నమో దయ్యే అవకాశం వుండటం వల్ల పోలింగ్ కేంద్రాలు ఆక్రమించిన దుండగులకు గతంలోని వెసులు బాటు పోయింది.వెనువెంటనే బలగాలు ఆ పోలింగ్ కేంద్రాన్ని చేరుకుని పరిస్థితిని చక్కదిద్దే అవకాశం వుండటం వల్ల వారి ఆటలు సాగటం లేదు. 1982లో తొలిసారి ఈవీఎంలతో కేరళలో ఒక ఉప ఎన్నిక నిర్వహించారు. అయితే తగిన చట్టం లేకుండా ఈవీఎంల వినియోగం చెల్లదంటూ సుప్రీంకోర్టు ఆ ఎన్నికను రద్దు చేసింది. 1998లో ఢిల్లీ, రాజస్థాన్, మధ్యప్రదేశ్‌లలో కేవలం కొన్ని నియోజక వర్గాల్లో 45 ఈవీఎంలను ప్రయోగాత్మకంగా వినియోగించారు. ఈవీఎంలపై తరచు ఫిర్యాదులు వస్తున్నందువల్ల వాటికి ప్రింటర్లను అనుసంధానించాలని 2013లో సుప్రీంకోర్టు ఆదేశించింది. 2014 సార్వత్రిక ఎన్నికల్లో పరిమితంగా దాన్ని అమలు చేసినా... ఆ తర్వాత కాలంలో వీవీ ప్యాట్‌ల పూర్తిస్థాయి వినియోగం మొదలైంది.ఓటరు తనకు నచ్చిన గుర్తుకు ఓటేసిన వెంటనే ప్రింటర్‌పై ఆ పార్టీ పేరు, గుర్తు ఏడు సెకన్లపాటు కనబడే ఏర్పాటుచేశారు. ఆ వెంటనే ఒక స్లిప్‌పై అది ప్రింటయి దానికి అనుసంధానించిన బాక్స్‌లో పడుతుంది. పోలింగ్ సమయంలోనైనా, కౌంటింగ్ సమయంలోనైనా ఈవీఎంలను దేనితోనూ అనుసంధానించటం సాధ్యంకాదని... రిమోట్ కంట్రోల్, బ్లూటూత్, వైఫైలతో నియంత్రించటం కూడా అసాధ్యమని ఎన్నికల సంఘం పదే పదే చెబుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలైన బెంగళూరు బెల్, హైదరాబాద్ ఈసీఐఎల్ వీటిని ఉత్పత్తి చేస్తున్నాయి. పోలింగ్‌కు ముందు ఈవీఎంల తనిఖీకి అభ్యర్థులకు అవకాశం ఇస్తున్నారు. చిత్రమేమంటే ఈ ప్రక్రియపై ఓటర్లనుంచి ఎప్పుడూ ఫిర్యాదులు లేవు.ఇప్పుడు మళ్లీ బ్యాలెట్ పేపర్‌కు మళ్లాలన్న వినతిని తోసిపుచ్చటంతోపాటు వీవీ ప్యాట్ స్లిప్ లను ఓటర్లే తీసుకునేలా, పరిశీలించుకున్నాక వారే బ్యాలెట్ బాక్స్‌లో వేసేలా చూడాలన్న కోరికను సుప్రీంకోర్టు ధర్మాసనం అంగీకరించలేదు. ఈవీఎంల ద్వారా వెల్లడయ్యే ఓట్ల సంఖ్యనూ, వీవీప్యాట్ స్లిప్‌లనూ లెక్కించి రెండూ సరిపోలినప్పుడే ఫలితం ప్రకటించాలన్న పిటిషనర్ల వినతిని కూడా తిరస్కరించింది. అయితే పార్టీల గుర్తులను కంప్యూటర్ ద్వారా ఈవీఎంలలో లోడ్ చేయటానికి ఉపయోగించే సింబల్ లోడింగ్ యూనిట్ (ఎస్‌ఎల్‌యూ)లను ఎన్నికల పిటిషన్లు పడిన సందర్భాల్లో పరిశీలించేందుకు అనువుగా 45 రోజులు భద్రపరచాలని ఆదేశించింది.అంటే ఇకపై ఈవీఎంలతో పాటు ఎస్‌ఎల్‌యూలు కూడా సీల్ చేసివుంచటం తప్పనిసరి. అలాగే రెండు, మూడు స్థానాల్లో నిలిచిన అభ్యర్థులు ఫిర్యాదుచేస్తే ప్రతి పార్లమెంట్ నియోజకవర్గంలోనూ 5 శాతం ఈవీఎంలనూ, ఎస్‌ఎల్‌యూలనూ ఇంజనీర్ల, ఉత్పత్తిదారుల సమక్షంలో తనిఖీకి అనుమతించవచ్చు. అయితే ఫలితాలొచ్చిన ఏడు రోజుల్లో ఫిర్యాదులు చేయాలి. అలాగే వీవీ ప్యాట్ స్లిప్‌లు లెక్కించే యంత్రాలు సమకూర్చుకునే ఆలోచన చేయాలని ఈసీని కోరింది. ఏదేమైనా బాహాటంగా బయట పడిన సందర్భాలుంటే తప్ప ఈవీఎంలపై అనవసర రాద్ధాంతానికి ముగింపు పలకటం అవసరం. ఇందుకు బదులు ప్రజల్లో విశ్వసనీయత పెంచుకోవటం ఎలా అన్న అంశంపై పార్టీలు దృష్టి సారించాలి.

# చంద్రబాబు తోనే రాష్ట్రంలో స్వర్ణయుగం రాబోతుంది



ఎటపాక: :రాష్ట్రంలో టీడీపీ పార్టీ అధికారంలోకి వస్తే స్వర్ణయుగం వస్తుంది అని టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి అన్నారు.కూటమి అభ్యర్థులు అయిన అరకు బీజేపీ అభ్యర్థి కొత్తపల్లి గీత, రంపచోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మిరియాల శిరీష దేవి విజయాన్ని కాంక్షిస్తూ అల్లూరి సీతారామ రాజు జిల్లా ఎటపాక మండలం పిచ్చుకలపాడు పంచాయతీ పరిధిలో గల గుండువారి గూడెం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాని మంగళవారం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా టీడీపీ సీనియర్ నాయకులు పాటి చలపతి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కి రాజధాని కావాలన్న, యువతకు ఉద్యోగ అవకాశాలు కావాలన్న టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కావాలి అని,సైకిల్ రావాలి అంటే సైకో పోవాలని,జగన్ పాలన రాష్ట్రం అప్పుల ఊబిలో కురుకుపోయింది అని,రాజధానిని, సచివాలయాలను ఇలా పలు ప్రభుత్వ కార్యాలయాలను తాకట్టు పెట్టి బటన్ లు నొక్కుతున్న జగన్ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించలేదు అని అన్నారు.వచ్చే ఎన్నికలు అధికార దర్పానికి ,నిజాయితీకి జరిగే యుద్ధమని దీనికి మనం అందరం సిద్ధంగా ఉండాలని, అభివృద్ధి చేసే చంద్రబాబు నాయుడి ని ముఖ్యమంత్రి చేయాలనీ ఆయన అన్నారు.ఈ ఈ కార్యక్రమంలో భానోత్ అశోక్,గుగులోతు కోటయ్య,అజ్మీర కృష్ణ,అజ్మీరా అనిల్,జాటోత్ చరణ్,అజ్మీరా శ్రీధర్,రమేష్ గుండి,రమేష్ నుపా,ప్రసాద్ గుండు,జయరావ్ గుండి,అఖిల్, తెలుగు యువత నాయకులు పాటి సంపత్,ఎటపాక పంచాయతీ తొమ్మిదవ వార్డ్ మెంబర్ అలవాల వెంకటరావు,పుట్టకుంట కిషోర్,ఐటీడీపి క్లస్టర్ ఇంచార్జి బాచినేని శ్రీకాంత్, దాడి రామకృష్ణ,సద్దెనపు సత్యనారాయణ,బంటు వెంకన్న,సరిహద్దు వెంకన్న,కొతుర్తి శివకోటయ్య,దాడి ప్రవీణ్,పాలడుగు నవీన్,దుదుకూరు రాము,కొర్రపాటి సాయి,రాసాల చంటి,సిర్ర వెంకటేశ్వర్లు,జలకం శ్రీను,పసుపులేటి వెంకటేష్ రాజు,కోతుర్తి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# బాబును నమ్మితే చంద్రముఖిని నిద్రలేపినట్లే..

సీతానగరం ,మే 7 (రాయల్ జర్నలిజం): వైయస్సార్ పార్టీ అధినేత సీఎం జగన్ మోహన్ రెడ్డి రాజానగరం నియోజవర్గం కోరుకొండ మహాసభలో పాల్గొన్నారు.కోరుకొండ సభలో జగన్ పిలుపు.మీ అందరి ఆశీస్సులతో ఐదేళ్లు వివిధ పథకాలను బటన్ నొక్కి నీరుగా ఇళ్ళకే చేరవేశానని ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు.ఈ పథకాలు కొనసాగాలంటే మరోసారి తనకు అవకాశం ఇవ్వాలని అభ్యర్థించారు. పొరపాటున చంద్రబాబు నాయుడు మాయమాటలు నమ్మి ఓటు వేస్తే పథకాలు ముగించేస్తాడని ఆయన హెచ్చరించారు. మంగళవారం రాజానగరం నియోజకవర్గ కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలో ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్మోహన్ రెడ్డి తో స్థానిక ఎమ్మెల్యే జక్కంపూడి రాజా రాజమహేంద్ర వరం పార్లమెంట్ అభ్యర్థి గూడూరి శ్రీనివాస్ కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అంటే కొండచిలువ నోట్లో తలపెట్టినట్లేనని,చంద్రముఖిని నిద్రలేపినట్లేనని ఆయన ఎద్దేవా చేశారు.దేవుని దయతో చల్లని దీవెనలతో ఐదేళ్ల కాలంలో గతంలో ఎన్నడూ జరగని అభివృద్ధి సంక్షేమ పథకాలు చేశామని ఆయన గుర్తు చేశారు వివిధ పథకాలను నేరుగా లబ్ధిదారుల కు చేర్చడం ద్వారా 2లక్షల 70 వేల కోట్లరూపాయలను సొమ్మును లబ్ధిదారుల ఖాతాలలో వేసామని ఆయన చెప్పారు.ఈ విధంగా బటన్ నొక్కడం ద్వారా నేరుగా ఖాతాలలో జమ చేయడం ఏప్పుడైనా చూశారా అని ఆయన ప్రశ్నించడంతో మీ హయాంలోనే ఇలాంటి చేకూరిందని ప్రజల నుంచి ప్రతిస్పందన వచ్చింది.లంచాలు లేకుండా పథకాలను నేరుగా అందించడం ఏప్పుడైనా చూశారా అని ప్రశ్నించగా మీ హయాంలోనే ఇలా జరిగిందంటూ సభలో ప్రజలు ప్రతిస్పందించారు. గోరుముద్ద,అమ్మ ఒడి, విద్యాదీవెన, వసతి దీవెన,ఫీజు రియంబర్స్మెంట్ పథకాల ద్వారా పేదలు చదువుకోవడానికి పెద్ద పీఠం వేయడం జరిగిందన్నారు.అక్కా చెల్లెమ్మల కోసం ఆసరా, చేయుత,సున్నావడ్డీ,కాపు నేస్తం, ఈబిసి నేస్తం,31 లక్షల పట్టాలు రిజిస్ట్రేషన్ చేశామని 22 లక్షల నిర్మిస్తున్నామని ఆయన తెలియజేశారు.అవ్వ తాతలకు ఇంటి వద్దకే 3వేల పెన్షన్,ఇంటి వద్దకే పౌర సేవలు, ఇంటి వద్దకే పథకాలు,ఇంటి వద్దకే రేషన్ అందించామని ఆయన చెప్పారు. ఇలాంటివి ఎప్పుడైనా గతంలో జరిగాయా అని ప్రశ్నించి జవాబు రాబట్టారు.2014-2019 మధ్యలో పరిపాలన చేసిన చంద్రబాబు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేదని ఆయన పేర్కొన్నారు. అప్పటికి తెలుగుదేశం మేనిఫెస్టో లోని అంశాలను ప్రజలకు చూపిస్తూ అప్పుడు అమలు చేయకుండా ఇప్పుడు కొత్త హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని సీఎం జగన్ ఎద్దేవా



చేశారు.పాడైపోయిన సైకిల్ను బాగు చేసుకోవడానికి తాపత్రయం పడుతున్న చంద్రబాబు, ముందుగా ఎర్ర చొక్కల దగ్గరికి వెళ్ళాడని అక్కడ కుదరకపోవడంతో దత్తపుత్రుడు పవన్ కళ్యాణ్ దగ్గరికి వెళ్లాడని,అది చాలకా,వదినమ్మ ద్వారా ఢిల్లీ పెద్దల దగ్గరికి వెళ్ళాడన్నారు.అప్పట్లో ముగ్గురు కలిశారని ఇప్పుడు కూడా ముగ్గురు కలిసి కూటమిగా ఏర్పడి మేనిఫెస్టో డ్రామాలకు తెరదీశారని అని కోరుకుంటూ ఇది నమ్ముతారా అని ప్రశ్నించారు.కోరుకొండ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారం గురించి ఎమ్మెల్యే రాజా తన దృష్టికి చాలాసార్లు తీసుకువచ్చారని ఫైల్ కూడా ముందు కదిలిందని చివరి నిమిషంలో ఎన్నికల కోడ్ రావడం తో ఆప్రక్రియ ఆగిందని,మళ్లీ మన ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ ప్రక్రియను పూర్తి చేస్తామని ఆయన ప్రకటించారు.జనసేన అభ్యర్థిగా పోటీ చేస్తున్న వ్యక్తి ఉద్యోగాల పేరుతో డబ్బులు ఎత్తేసాడని అటువంటి వ్యక్తి మీకు అవసరమ,అని ఆయన ప్రశ్నించారు. మీ అందరి సంక్షేమం,అభివృద్ధి కోరుకునే తన తమ్ముడి లాంటి జక్కంపూడి రాజాను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని అలాగే రాజమండ్రి ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ గూడూరి శ్రీనివాసుని ఈనెల 13న జరిగే ఎన్నికలలోగెలిపించాలని ఆయన కోరారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ నియోజక వర్గాన్ని అన్ని రంగాలలో రాష్ట్రంలోనే ఉన్నతంగా తీర్చిదిద్దామన్నారు.ఒకరు ఓటు వేస్తే ముగ్గురు పని చేస్తామని చెప్పడం జరిగిందని కానీ నేడు అయిదుగురు పని చేస్తున్నామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు .మరోసారి గెలిపిస్తే రాజానగరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దుతానని ప్రకటించారు.రాజానగరం నియోజకవర్గంలో గత ఐదేళ్ల కాలంలో 1778 కోట్ల రూపాయలతో అభివృద్ధికి 1377 కోట్ల రూపాయలతో సంక్షేమం 20వేల 170 మందికి ఇళ్ల స్థలాలు పట్టాలు, రైతులకు రెండో పండుగ పుష్కలంగా సాగునీరు అందించడం జరిగింది అన్నారు.ఈ సందర్భంగా సిజిసి సభ్యురాలు జక్కంపూడి విజయ లక్ష్మి మాట్లాడుతూ ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ కాకుండా జక్కంపూడి కుటుంబం గురించి మాట్లాడేటప్పుడు ఒకటికి రెండుసార్లు ఆలోచించి మాట్లాడాలని వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని బిజెపి ఎంపీ అభ్యర్థిని పురందేశ్వరికి హితవు పలికారు.ప్రజల కోసమే తమ కుటుంబం పనిచేస్తుందని ఆమె స్పష్టం చేశారు.రాజాను మరోసారి గెలిపించాలని కూటమి ఎత్తుగడలకు మోసపోవద్దని ఆమె కోరారు.డాక్టర్ గూడూరి శ్రీనివాస్ మాట్లాడుతూ జగనన్న హయంలో జరిగిన అభివృద్ధిని వివరించారు.ఈ అభివృద్ధి సంక్షేమం కొనసాగాలంటే జగనన్న మరోసారి సీఎం చేయాలన్నారు.

# యువతలో అల్లూరి ఆశయ స్ఫూర్తి కావాలి



భీమవరం,మే 7 (రాయల్ జర్నలిజం): దేశ స్వతంత్రం కోసం మన్య ప్రజలను చైతన్యం తీసుకువచ్చి పోరాటం చేసిన విప్లవ వీరుడు అల్లూరి సీతారామరాజు స్ఫూర్తి ప్రతి యువతి యువకుల్లో ఉండాలని భీమవరం ఎస్ ఆర్ కే ఆర్ ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం జగపతి రాజు పేర్కొన్నారు. అల్లూరి సీతారామరాజు శత వర్ధంతి సందర్భంగా సీతారామరాజు స్వగ్రామం పశ్చిమగోదావరి జిల్లా మొగల్లులో కళాశాల తరఫున అల్లూరి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఏడాది అల్లూరి మన్యం వీరుని 125వ జయంతి సందర్భంగా తమ కళాశాల సీతారామరాజు విగ్రహం ప్రాంగణంలో గ్రీనరీ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నేటితరం యువత అల్లూరిని ఆదర్శంగా తీసుకొని దేశం కోసం సేవ చేయటం, సమాజానికి తమ సేవలు అందించడం వంటి మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. కనీస వసతులు లేని గిరిజన గ్రామాల్లో గిరిజనుల్లో సైతం దేశభక్తిని ప్రేరేపించి ఉద్యమ బాటలో నడిపించిన దేశభక్తుడు త్యాగ ధనులు అల్లూరి సీతారామరాజు అని పేర్కొన్నారు. తాను అల్లూరి స్వగ్రామంలో జన్మించటం అదృష్టంగా భావిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నీరుకొండ పండు జనసేన గూటికి



తాడేపల్లిగూడెం,మే 7 (రాయల్ జర్నలిజం): పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యూత్ విభాగం సెక్రటరీ తాడేపల్లిగూడెం 14వ వార్డు ఇన్చార్జ్ నీరుకొండ పండు జనసేన పార్టీలో చేరిక.. పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం సెక్రటరీ మరియు 14వ వార్డు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ నీరుకొండ పండు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆయన పదవులకు రాజీనామా చేసి జనసేన టిడిపి బిజెపి ఉమ్మడి అభ్యర్థి బొలిశెట్టి శ్రీనివాస్ సమక్షంలో జనసేన పార్టీలో చేరడం జరిగింది....

# సమాచార చట్టం సర్కార్‌ను నిలదీసే అస్త్రం

### వ్యవస్థాపక అధ్యక్షులు బీ హెచ్ సుమిత్రానందన్



భీమవరం,మే 7 (రాయల్ జర్నలిజం): జై ఆంధ్ర సమాచార హక్కు సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు బి హెచ్ సుమిత్రానందన్ మాట్లాడుతూ ఈ చట్టం కేవలం సమాచార తెలుసుకోవడానికి కాదు ప్రభుత్వాన్ని నిలదీసే అస్త్రం అని కూడా అన్నారు .ప్రశ్నించే హక్కే ప్రజాస్వామ్యానికి పునాది అన్నారు . ఈ చట్టం ద్వారా ప్రభుత్వ నుండి ఎన్ని నిధులు మంజూరయ్యాయి ఎంత ఖర్చు పెట్టారు .అనేది తెలుసుకోవచ్చు అన్నారు . కానీ కొంతమంది అధికారులు సమాచారం ఇవ్వడం లేదు అన్నారు . ఈ చట్టం అంటే అవినీతి అధికారులకు భయం అన్నారు . ప్రతి పౌరుడికి ఈ చట్టంపై అవగాహన అవసరం అన్నారు.గత మూడు సంవత్సరాలుగా ఈ చట్టంపై మండల స్థాయి నుండి జిల్లాలలో ఏపీ తెలంగాణ రాష్ట్రాల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు . ఈ చట్టాన్ని తుంగలోకి తొక్కాలని నిర్వీర్యం చేయాలని చూస్తున్నారని అన్నారు .జాతీయస్థాయిలో అన్ని రాష్ట్రాల్లో ఈ చట్టంపై సమావేశాలు ఏర్పాటు చేసి అవగాహన కల్పిస్తామన్నారు

# సాహిత్యంతో స్వాతంత్ర్య కాంక్ష రగిల్చిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్



భీమవరం,మే 7 (రాయల్ జర్నలిజం):సాహిత్యంతో స్వాతంత్ర కాంక్ష రగిల్చిన విశ్వకవి రవీంద్రనాథ్ ఠాగూర్ అని, మహర్షి రవీంద్రనాథ్ ఠాగూర్ పేరు తలచుకోగానే మన హృదయం ఆయన పట్ల గౌరవంతో నిండిపోతుందని, కవి, కథకుడు, గేయ రచయిత, సంగీతకారుడు, నాటక రచయిత, చిత్రకారుడు మొత్తానికి మల్టీటాలెంటెడ్ పర్సన్ అని భీమవరం ఆర్ఆర్.డిఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వికె ప్రసూన అన్నారు. శ్రీవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో ఆర్ఆర్ డిఎస్ కళాశాలలో రవీంద్రనాథ్ ఠాగూర్ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ ప్రసూన మాట్లాడుతూ ఆయన మన మధ్యలో లేకున్నా కానీ ఆయన రచనలు, కథలు, కవితలు ఆలోచనల ద్వారా ఎప్పటికీ మనతోనే ఉంటాయని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ కే శ్రీనివాసరావు, హిస్టరీ ప్రొఫేసర్ డాక్టర్ సత్యనారాయణ, పి అమూల్యరావులు రవీంద్రనాథ్ ఠాగూర్ జీవిత చరిత్రను వివరించారు. నిర్వాహకులు చెరుకువాడ రంగసాయి మాట్లాడుతూ జన గణ మన' భారత జాతీయ గీతం కాగా, మరోవైపు బంగ్లాదేశ్ జాతీయ గీతం 'అమర్ సోనార్ బంగ్లా' కూడా ఆయన స్వరకల్పన చేసింది కూడా అయనేనని అన్నారు. కార్యక్రమంలో పట్టణ లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు నరహరిశెట్టి కృష్ణ, ఎస్ కే చాన్ భాషా, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మత్స్యకారులను పట్టించుకోని సీఎం జగన్

- వైసీపీ పాలనలో పల్లె కారుల, మత్స్యకారులు బతుకు గంగపాలు
- ఉప్పు రైతులు బ్రతుకు ఉప్పునీటి పాలు చేసిన జగన్
- పల్లె కారుల అభివృద్ధికి కృషి చేస్తా
- ఉప్పు రైతుల సమస్యలని పరిష్కరిస్తా
- మండుటెండలోను అలుపెరగని ప్రచారం
- ఉప్పుకోటారిలో ఉప్పు కొట్టిన ఏలూరి
- చిన్నగంజాం మండలంలో విస్తృత ప్రచారంలో ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి

రాయల్ జర్నలిజం( పర్చూరు ) మే 07 : మత్స్యకారులను పల్లెకారులను మాయ మాటలు చెప్పి వారిచే ఓట్లు వేయించుకొని వారి అభివృద్ధిని జగన్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని ప్రజా కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు మండిపడ్డారు. చిన్నగంజాం మండలం కొత్తపాలెం పంచాయతీ రామచంద్ర నగర్, పెద్దపల్లి పాలెం, పల్లిపాలెం, బాపయ్య నగర్, కృష్ణానగర్, సంగం,జీడి చెట్ల పాలెం ,మోటుపల్లి, రుద్రమాంబపురం , అడివీధి పాలెం, కడవకుదురు గ్రామాలలో విస్తృతంగా పర్యటించి ప్రచార నిర్వహించారు. మండుటెండను సైతం లెక్కచేయకుండా ప్రజా కూటమి అభ్యర్థి ఏలూరి , జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ తో కలసి ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో మత్స్యకారులకు సబ్సిడీపై డీజిల్ మారబోట్లు వలలు ఇచ్చి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేసామన్నారు. కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇప్పించి వారికి ఆర్థిక భరోసా కల్పించామన్నారు.ఈ ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేనివిధంగా పెట్రోల్ డీజిల్ రేట్లు విపరీతంగా పెంచి మత్స్యకారు లను పొట్ట కొట్టారన్నారు. చిన్నగంజాం మండలం ప్రాంత పరిధిలో 20 వేల మంది ఉప్పు రైతులు ఉన్నారన్నారు. ఈ ప్రాంతం నుంచి దేశంలో చాలా ప్రదేశాలకి ఉప్పు ఎగుమతి అవుతుందని,గత ప్రభుత్వం ఉప్పు రైతులకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకుందన్నారు. వైసీపీ ప్రభుత్వం ఉప్పు రైతులకు మద్దతు ధర కల్పించకుండా వారి బ్రతుకు ఉప్పునీటి పాలు చేశారన్నారు. ఈ సందర్భంగా ఉప్పు కోటారులను పరిశీలించి ఉప్పు రైతుల సమస్యల గురించి ఆరా తీశారు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ సమస్యలన్నీ త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం మత్స్యకారులకి 50 సంవత్సరాలకే పెన్షన్ అందించిందని కానీ ఈ వైసీపీ ప్రభుత్వం అవేమీ చేయకుండా వారి బ్రతుకులు గంగపాలు చేసేసిందన్నారు. ఈ పరిస్థితిని గమనించిన పల్లె కారులు, మత్స్యకారులకు ఒక్క అవకాశం అని అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ప్రజలను మోసం చేసిన తీరు అందరికీ అర్థమైందన్నారు. మత్స్యకారులకి మరల 50 సంవత్సరాలకే పెన్షన్ అందిస్తామని సబ్సిడీ లోన్ ఇచ్చి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని పేర్కొన్నారు. పల్లెలలో రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీరు సదుపాయం కల్పించి, రోడ్ల ను సైతం అభివృద్ధి చేస్తామని తెలిపారు.తెదేపా జనసేన బిజెపి ఓటమి ప్రభుత్వం



అధికారంలోకి రాగానే డీజిల్ ధరలు తగ్గించి వారికి ఆర్థికంగా తోడ్పాటున అందిస్తామని పేర్కొన్నారు. కూటమి అభ్యర్థిగా తనను, లోక్ సభ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ ని తమ ఓట్లతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరికి అడుగడుగునా ఘన స్వాగతం పలికారు మహిళలు గుమ్మడికాయలతో దిష్టి తీస్తూ సాంబన్నను ఆశీర్వదించారు. అడుగడుగునా పూల వర్షం కురిపించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.

# జిల్లాలో ఎన్నికల సన్నద్ధత, భద్రతా చర్యలపై సంతృప్తి




రాయల్ జర్నలిజం ( రాయచోటి ) మే 07 : ఎన్నికల ప్రక్రియను ఉన్నతమైన బాధ్యతగా భావించాలి. సార్వత్రిక ఎన్నికలవేళ సమర్థవంతంగా పనిచేస్తూ భద్రతా నిఘా చర్యలను మరింత పటిష్టం చేయండి. జిల్లాలో నిష్పక్షపాత, పారదర్శక ఎన్నికల నిర్వహణకు కృషి చేయాలని జిల్లా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాంమోహన్ మిశ్రా, ఐఏఎస్(రిటైర్డ్) అన్నారు. మంగళవారం రాయచోటి కలెక్టరేట్ నందలి మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ ఆధ్వర్యంలో జిల్లాకు స్పెషల్ జనరల్ అబ్జర్వర్ గా విచ్చేసిన రామ్మోహన్ మిశ్రా అధ్యక్షతన జిల్లాకు చెందిన అబ్జర్వర్లు మరియు నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇందులో భాగంగా ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాలు, నిబంధనల మేరకు సాధారణ ఎన్నికలను పురస్కరించుకొని వివిధ అంశాలలో జిల్లాలో చేపట్టిన ఎన్నికల సన్నద్ధత, తీసుకున్నచర్యలు, అమలు ప్రక్రియ, భద్రత చర్యలు తదితర అంశాలలో కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ మరియు జిల్లా ఎస్పీ కృష్ణారావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా స్పెషల్ జనరల్ అబ్జర్వర్ కు వివరించారు. అనంతరం స్పెషల్ జనరల్ అబ్జర్వర్ మాట్లాడుతూ... స్వేచ్ఛ, పారదర్శక విధానంలో ఫ్రెండ్లీ నేచర్ తో జిల్లాలో ఎన్నికల నిర్వహించి విజయవంతం చేయాలన్నారు. సీజ్ చేసిన నగదు, వస్తువుల విడుదలలో జాప్యం లేకుండా, సామాన్యులకు ఇబ్బంది లేకుండా త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. సమావేశంలో కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి యం. అభిషిక్త్ కిషోర్ మాట్లాడుతూ... జిల్లాలో సాధారణ ఎన్నికల నిర్వహణ కోసం అన్ని విధాల సంసిద్ధంగా ఉన్నామన్నారు. జిల్లాలో ఒక పార్లమెంటు ఆరు అసెంబ్లీ నియోజకవర్గాలు, 14,26,834 మంది ఓటర్లు ఉన్నారని పేర్కొన్నారు. ఎన్నికల కోసం 1126 లోకేషన్స్ లో 1609 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇందులో 413 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలుగా గుర్తించడం జరిగిందన్నారు. మూడు నియోజకవర్గాలలో పూర్తిగా, మిగిలిన నియోజకవర్గాలలో 50 శాతం పైగా వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అలాగే సార్వత్రిక ఎన్నికల కోడ్ నేపథ్యంలో తనిఖీలలో భాగంగా స్వాధీనం చేసుకుని ఎఫ్ఐఆర్ ఫైల్ కాని నగదు వస్తువులను సులభతరంగా విడుదల చేసేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన జిల్లా సీజర్స్ పరిష్కార కమిటీ ద్వారా తక్షణ పరిష్కారాన్ని అందివ్వడం జరుగుతోందన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ప్రకారం కమిటీ విచారిస్తుందని, సంబంధిత ఆధారాలను పరిశీలన, విచారణ, నిజనిర్ధారణ అనంతరం సీజర్ చేయదగినవి కాదని నిర్ధారించాక సదరు కేసును, స్వాధీనం చేసుకున్న నగదును సంబంధిత వ్యక్తులకు విడుదల చేయడానికి కమిటీ ద్వారా తక్షణమే చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. సమావేశంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ... జిల్లాలో సజావుగా, స్వేచ్ఛగా ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఎన్నికల రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా జిల్లా, ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ల ఏర్పాటు, సీజర్స్ నమోదు, వాహనాల తనిఖీ, కమ్యూనికేషన్ ప్లాన్ తదితర అంశాలలో తీసుకున్న చర్యలను వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో జిల్లాలో తీసుకున్న ఎన్నికల సన్నద్ధత, భద్రతా చర్యలపై స్పెషల్ జనరల్ అబ్జర్వర్ రాం మోహన్ మిశ్రా సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రాజంపేట పార్లమెంట్ పోలీస్, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు దిల్ నవాజ్ అహ్మద్, రవీంద్ర కుమార్, నియోజకవర్గాల జనరల్ అబ్జర్వర్లు, ఓం ప్రకాష్ బంకర్, కవిత ఎస్ మన్నికేరి, ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు వైభవ్ శుక్ల, ఎస్.జి.మూన్, జాయింట్ కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, డిఆర్ఓ సత్యనారాయణరావు, నోడల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# భీమావారిపాలెంలో కోనాకు విశేష స్పందన





రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 07 : పట్టణంలోని 20వ వార్డు భీమావారి పాలెంలో వైసిపి అభ్యర్థి కోనా రఘుపతికి మద్దతుగా వైసిపి నాయకులు ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు వార్డు లోని ప్రతి ఇంటికి తిరిగి కోనా రఘుపతి చేసిన అభివృద్ధి మరియు జగన్ మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గురించి వివరించారు. రానున్న ఎన్నికల బ్యాలెట్ నమూనా ను చూపించి కోనా రఘుపతి కి వోటు వేయాలని కోరారు. గతంలో ఎన్నడూ లేని విధంగా భీమావారి పాలెం లో కోనా రఘుపతికి మద్దతు లభించింది. ఎంతో కాలంగా పాత బస్ స్టాండ్ వద్ద నుండి భీమావారిపాలెం వెళ్ళే రోడ్డు ఇరుకుగా ఉండటంతో ఎన్నో ఇబ్బందులు పడుతూ ఉన్న తరుణంలో ఆ ప్రాంత వాసులు కోరిందే తడవుగా 40 అడుగుల రోడ్డును నిర్మించి ప్రజాభిమానాన్ని కూడగట్టుకున్నారు. దాని పర్యావసానమే నేడు భీమావారి పాలెం వాసుల గుండెల్లో కోనా రఘుపతి నిలిచిపోవడం అని పలువురు ఆ ప్రాంతవాసులు అభిప్రాయపడుతున్నారు. కార్యక్రమం లో వార్డు వైసిపి నాయకులు లేళ్ళ వెంకట రమేష్, నాగావరపు కృష్ణ మూర్తి, లేళ్ళ శ్రీనివాసరావు ( అడ్వకేట్ ), తోట బాబి, దేగల రాజేశ్వర రావు, బొమ్మిశెట్టి రత్నగుప్త ( రైస్ మిల్లు బాబు ), కత్తుల శ్రీను, కల్యాణం బాబ్జి, కావటి బాజీ, మారిశెట్టి శుబ్రమన్యం, భీమావారిపాలెం పెద్దలు, వైసిపి నాయకులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# చంద్రబాబు కనుసన్నల్లో నడుస్తున్న ఎన్నికల కమీషన్



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 07 : చంద్రబాబు డైరెక్షన్ లో రాష్ట్ర ఎన్నికల కమీషన్ వ్యవహరిస్తుందంటూ బాపట్ల నియోజకవర్గ శాసనసభ్యులు మరియు వైసిపి అభ్యర్థి కోనా రఘుపతి విమర్శించారు. మంగళవారం స్థానిక వైసిపి కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు కనుసంనాల్లో ఎన్నికల కమీషన్ నడవడం ఎంతో దురదృష్టకరం అన్నారు. వేరే ఏ రాష్ట్రంలో లేని విధంగా ఇక్కడి ఆన్ గోయింగ్ స్కీముల నిధుల విడుదలను బాబు డైరెక్షన్లో ఈసీ అడ్డుకోవడం విచారకరమన్నారు. విద్యాదీవెన, ఇన్ సబ్సిడీ నిధులు విడుదల చేయకూడదని, కోడ్ ఉందని ఈసీ చెప్పిందని, చివరకు సబ్సిడీ పై విత్తనాల సరఫరా కూడా చేయకూడదంటూ అడ్డుకోవడం ఎంతో దారుణం అన్నారు. ఇవన్నీ గత 5 సంవత్సరాలుగా అమలు చేస్తున్న పథకాలే తప్ప ఇప్పుడు కొత్తగా ప్రవేశాపెట్టినవి కాదన్నారు. అమలులో ఉన్న సంక్షేమ పథకాలకు ఎన్నికల కోడ్ వర్తించదని అందరికీ తెలిసిన విషయమేనని, కానీ ఈసీ మాత్రం తన నిబంధనలకు అనుగుణంగా కాకుండా చంద్రబాబు ఆదేశాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందన్నారు. పక్కన ఉన్న తెలంగాణ రాష్ట్రంలో మాత్రం పథకాల అమలుకు మోకాలు అడ్డలేదన్నారు. వచ్చే రెండు రోజులు తెలంగాణలో రైతుల ఖాతాల్లోకి రైతు భరోసా నిధులు జమ కానున్నాయని తెలిపారు. తెలంగాణలో పంట నష్టపోయిన రైతుల ఇన్పుట్ సబ్సిడీ ఇవ్వటానికి తెలంగాణలో లేని కోడ్ ఇక్కడే ఎందుకు అని ప్రశ్నించారు. చంద్రబాబు ఎన్డిఏ తో జత కట్టిన తర్వాత ఈసీ వైసీపీ పట్ల వివక్షపూరితంగా వ్యవహరిస్తుందనటానికి ఇంతకు మించిన ఉదాహరణ ఉంటుందా అని ప్రశించారు. కార్యక్రమం లో పట్టణ వైసిపి అధ్యక్షులు కాగిత సుదీర్ బాబు, నాగావరపు కృష్ణమూర్తి, కొర్రె కొండలు, బూర్లె అనిల్, తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# బాపట్ల యువత కోనా వైపే !!

రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 07 : తెలుగుదేశం మేనిఫెస్టో ఒక బూటకం అని చంద్రబాబు నాయుడు ఎప్పటికీ తన ఆజ్ఞలు వాగ్దానాలు నెరవేర్చలేదని అటువంటి పార్టీని నమ్మడం అంటే ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని ఆపుకోవడమేనని కోకి రామిరెడ్డి అభిప్రాయపడ్డారు. మంగళవారం శాసనసభ్యులు కోన రఘుపతి ఆధ్వర్యంలో షుమారు 20 మందికి పైగా యువకులు వైసిపి పార్టీ లో చేరారు. వీరందరికీ కోనా రఘుపతి పార్టీ కండువా కప్పి వైసిపి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కోకి రామిరెడ్డి మాట్లాడుతూ కనీవిని ఎరగని విధంగా కోనా రఘుపతి బాపట్లని అభివృద్ధి పరిచారని, ఆ అభివృద్ధి ఫలాలు ఇప్పుడు బాపట్లలో కనబడుతున్నాయని తెలిపారు. బాపట్ల అభివృద్ధి కోసం యువత అంతా కోన రఘుపతి కే మద్దతు తెలుపుతున్నారని, 13 న జరిగే ఎన్నికల్లో



బాపట్ల యువత పెద్ద ఎత్తున కోన రఘుపతి కి ఓటు వేసి గెలిపిస్తారని వారు చెప్పారు. కార్యక్రమంలో నక్క సత్తార్ రష్మి,వీరారెడ్డి ఆర్కే రెడ్డి, ఎం రఘురామిరెడ్డి, సుబ్బారెడ్డి ,ఎం కొండల్రెడ్డి, హరికృష్ణ రెడ్డి, స్వామి రెడ్డి, వెంకట్ రెడ్డి, టి .వెంకట్ రెడ్డి, ఏం పున్నారెడ్డి, పి, నరసింహ, జగన్, పి నాగేంద్ర ,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# అల్లూరి సీతారామరాజుకు ఘన నివాళి




రాయల్ జర్నలిజం(బాపట్ల ) మే 07 : సూర్యలంక రోడ్ లోని అల్లూరి సీతారామరాజు విగ్రహానికి క్షత్రియ సేవా సంఘం ఆధ్వర్యంలో 100 ఏళ్ల అల్లూరి శతవర్ధంతి ఘనంగా మంగళవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మంతెన ఆనంద గజపతిరాజు మాట్లాడుతూ 100 ఏళ్ల భారత స్వాతంత్ర ఉద్యమంలో మన్యం విప్లవ పోరాటం ఒక మహోన్నత చరిత్రక ఘట్టం. ఆనాటి విప్లవ లక్ష్యాలే ఈనాటికి దోపిడీ, పీడన, అణిచివేత ఉన్నంతకాలం అల్లూరి సీతారామరాజు మన్యం విప్లవ జ్వాల రగులుతూ తెలుగుజాతికి స్ఫూర్తినిస్తూనే ఉంటుంది. 100 ఏళ్ల అల్లూరి శతవర్ధంతి సందర్భంగా ఆ మహోన్నత మన్య వీరునికి జోహార్లు తెలిపారు .ఈ కార్యక్రమంలో మంతెన ఆనంద గజపతి రాజు అధ్యక్షులు,కె. భాస్కర రాజు, జెడి.ప్రసాద్, కళ్ళం హరినాధ రెడ్డి, చాపల సుబ్రహ్మణ్యం, పఠాన్ రాజేష్, బెండపూడి రాధా, కోట వెంకటేశ్వర్ రెడ్డి, పి.శివాజీ రాజు, ఎం. విష్ణువర్ధన్ రాజు, కె. ప్రసాద్,తదితరులు పాల్గొన్నారు.

# విజయమే పరమావధిగా అడుగులు వేస్తున్న కాంగ్రెస్



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 07 : మంగళవారం పిట్టలవానిపాలెం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాపట్ల పార్లమెంటు అభ్యర్థి జేడి శీలం, బాపట్ల అసెంబ్లీ అభ్యర్థి గంటా అంజిబాబు లు చేస్తున్న సుడిగాలి పర్యటనకు భారీగా ద్విచక్ర వాహనాలతో జనం నీరాజనాల పలుకుతున్నారు.. తొలుత బిడారుదిబ్బ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించి, ప్రార్థన మందిరంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి అనంతరం ప్రారంభమైన ద్విచక్ర వాహనాల ర్యాలీ ఖాజిపాలెం వద్దకు చేరుకోగా మన్యం వీరుడు అల్లూరి సీతరామరాజు వర్ధంతి సంధ్బంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం అలకాపురం మీదుగా అల్లూరు వద్దకు చేరుకొని అక్కడ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.అనంతరం పిట్టలవానిపాలెం సెంటర్, మంతెనవారిపాలెం, కొత్తపాలెం, చందోలు, కత్తి వారిపాలెం,భవనంవారిపాలెం,రెడ్డి పాలెం, దమ్మన్నవారిపాలెం, యాజలి వరకు ర్యాలీ సాగింది. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గంటా నవీన్,డి ఆర్.శంకర్ రెడ్డి,శ్రీనివాసరెడ్డి, బాబురావు,మనోహర్,బన్ను,కిరణ్,శ్రీను,గంటా శ్రీను,కుమార్,మహిళా నాయకులు రేణుకా,గాయత్రి,శాంతి, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా



రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 07 : సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై నిరంతర నిఘా ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల, రేపల్లె నియోజకవర్గాలలోని పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి మంగళవారం పరిశీలించారు. రేపల్లె పేటేరు, తదితర ప్రాంతాలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు వెబ్ క్యాస్టింగ్, వీడియోగ్రఫీ ఉండాలన్నారు. గత ఎన్నికలలో పరిస్థితులు, అనుభవాలపై ఆరా తీశారు. సూక్ష్మ పరిశీలకులు నిరంతరం పరిశీలించేలా చూడాలన్నారు. తొలుత బాపట్ల ఇంజనీరింగ్ కాలేజీలో ఏర్పాటుచేసిన పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ లో ఓటింగ్ సరళిని ఆయన పరిశీలించారు. ఓటర్లకు ఎలాంటి సమస్యలు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం రేపల్లె ఆర్డిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ ను పరిశీలించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, రేపల్లె ఆర్డిఓ హేలా షారోన్, తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులు, వృద్ధులు సక్షం యాప్ ను వినియోగించుకోవచ్చు

రాయల్ జర్నలిజం( బాపట్ల ) మే 07 : రాబోవు సార్వత్రిక ఎన్నికలు 2024 సందర్భముగా భారత ఎన్నికల కమిషన్ వారు దివ్యాంగులైన ఓటర్లు కు ఓటింగ్ రోజున ఎటువంటి ఇబ్బందులకు గురి కాకుండా వారు ప్రత్యేక అవసరాల అభ్యర్ధన ను మరింత సులభతరం చేసేందుకు "సక్షం" %ూాఖూనాూవీ% యాప్ ను ఎన్నికల సంఘం వారు ఏర్పాటు చేశారు. దివ్యాంగులు మరియు సీనియర్ సిటిజన్ ఓటర్లు ఓటింగ్ వేయుటకు గూగుల్ ప్లే స్టోర్ లో " సక్షం" యాప్ డౌన్లోడ్ చేసుకొని, యాప్ లో పేరు నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ యాప్ నందు నమోదు చేసుకున్న ఓటర్లు తమ పోలింగ్ స్టేషన్ వివరములు తెలుసుకోవచ్చన్నారు. అదే విధంగా ఇంటి వద్ద నుండి పోలింగ్ స్టేషన్ వరకు వాహన సౌకర్యం కొరకు అభ్యర్ధన చేసుకోవచ్చన్నారు. వారికి మే 13, 2024 న ఓటు వేయుటకు పోలింగ్ స్టేషన్ లో వీల్ చైర్స్ అందుబాటు లో ఉంటాయన్నారు. ఓటు వేసే సమయము లో యెన్.సి.సి మరియు స్వచ్ఛంద సేవకుల సహాయం లభిస్తుందని తెలిపారు. దివ్యాంగులు, సీనియర్ సిటిజన్ ఓటర్లు ఈ అవకాశమును సద్వినియోగము చేసుకొనవాలసినదిగా జిల్లా ఎన్నికల అధికారి మరియు కలెక్టర్ తెలియచేసారు.

# ఎన్నికల వేళ.. చిక్కుల్లో పడ్డ వైఎస్ షర్మిల

అమరావతి : రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు కౌంట్ డౌన్ ఆరంభమైంది.. గడువు సమీపించింది. ఎన్నికలకు ఎంతో సమయం లేదు. ఇంకో ఎనిమిది రోజులు మాత్రమే వ్యవధి ఉంది.ఈ నెల 13వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా 175 అసెంబ్లీ, 25 లోక్‌సభ నియోజకవర్గాలకు ఒకే రోజున పోలింగ్ ప్రక్రియ పూర్తవుతుంది. జూన్ 4వ తేదీన ఓట్లను లెక్కిస్తారు.పోలింగ్ గడువు దగ్గర పడుతోండటం అన్ని పార్టీలు కూడా జనంలోకి చొచ్చుకెళ్తోన్నాయి. ఇంటింటి ప్రచారాన్ని చేపట్టాయి. కీలక నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీ సైతం తన ప్రచార ఉధృతిని పెంచింది. ప్రత్యేకించి- రాయలసీమ జిల్లాలో కాంగ్రెస్ తన ఉనికిని చాటుకునేలా కనిపిస్తోంది.కడప లోక్‌సభ అభ్యర్థిగా పోటీ చేస్తోన్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధినేత్రి వైఎస్ షర్మిల తన సొంత జిల్లా, నియోజకవర్గంపై దృష్టి పెట్టారు. నియోజకవర్గం పరిధిలో విస్తృతంగా పర్యటిస్తోన్నారు. తన అన్న, ముఖ్యమంత్రి వైటఎస్ జగన్మోహన్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని ఆమె ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో దూసుకెళ్తోన్నారు.మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసును షర్మిల పదే పదే ప్రస్తావిస్తోండటం ప్రాధాన్యతను సంతరించుకుంటోంది. వైఎస్ జగన్, వైఎస్ఆర్సీపీ కడప లోక్‌సభ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి ఈ హత్యోదంతంలో ప్రమేయం ఉన్నట్లు ఆమె చెబుతోండటం అటు రాజకీయంగా వివాదాస్పదంగా మారింది.ఎన్నికల ప్రచార కార్యక్రమాల్లో వివేకానందరెడ్డి హత్యోదంతాన్ని ప్రస్తావించకూడదంటూ కోర్టు ఆదేశాలు ఉన్నప్పటికీ- షర్మిల పట్టించుకోవట్లేదు. షర్మిల గానీ, ఆమె చెల్లెలు, వివేకానందరెడ్డి కూతురు నర్రెడ్డి సునీత గానీ ఈ ఘటన చుట్టే ప్రచారం చేస్తోండటం వివాదాలకు కేంద్రబిందువుగా మారింది.ఈ క్రమంలో షర్మిలపై కడప జిల్లా బద్వేలులో కేసు నమోదైంది. వివేకానందరెడ్డి హత్య ఘటనపై ఎలాంటి వ్యాఖ్యలు చేయకూడదంటూ కడప న్యాయస్థానం ఆదేశాలను జారీ చేసినప్పటికీ- ఆమె అదే అంశాన్ని ప్రస్తావిస్తోండటం దీనికి కారణమైంది. వైఎస్ఆర్సీపీ నాయకుల ఫిర్యాదు మేరకు బద్వేలు పోలీసులు షర్మిలపై కేసు నమోదు చేశారు.

# ఒక్క మాటతో తేల్చేసిన జగన్- ఏపీలో తీవ్ర చర్చ..!



అమరావతి : ఏపీలో ఎన్నికల పోలింగ్ కు కేవలం ఆరు రోజుల సమయం మాత్రమే ఉంది. ఇప్పటికే ఓటర్లు తాము ఎవరికి ఓటేయాలో డిసైడ్ అయిపోయారు. అయితే హెూరాహెూరీ పోరు సాగుతున్న నియోజకవర్గాల్లో ఆధిక్యం కోసం వైసీపీ, టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు చివరినిమిషంలో ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు.ఇప్పటికే పలు సర్వేలు కూడా ఈసారి ఏ పార్టీ అధికారంలోకి వస్తుందన్న దానిపై సొంత లెక్కల్ని ఇచ్చేసాయి. ఈ తరుణంలో సీఎం జగన్ నిన్న చేసిన వ్యాఖ్యలు ఒక్కసారిగా చర్చనీయాంశమయ్యాయి.రాష్ట్రంలో ఎన్నికల వేళ వరుసగా చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో ఎన్నికలు పాదర్శకంగా జరుగుతాయన్న నమ్మకం సన్నగిల్లుతోందంటూ నిన్న బందరు సభలో సీఎం జగన్ వ్యాఖ్యానించారు. ముఖ్యంగా పథకాల నిధుల విడుదలకు బ్రేకులు, డీజీపీ సహా కీలక అధికారుల బదిలీలు అధికార వైసీపీలో రేపుతున్న కల్లోలానికి సీఎం జగన్ వ్యాఖ్యలు అద్దం పట్టాయి. అదే సమయంలో విపక్షాలు కూడా దీనిపై చర్చించుకుంటున్నాయి.ఇన్నాళ్లూ వైనాట్ 175 అంటూ క్యాడర్ లో ఉత్సాహం నింపిన జగన్.. ఇప్పుడు ఎన్నికల వరకూ వచ్చేసరికి పారదర్శకంగా జరుగుతాయన్న నమ్మకం లేదని చెప్పేయడంపై సొంత పార్టీతో పాటు ఇతర పార్టీలు కూడా చర్చించుకుంటున్నాయి. జగన్ నోటి నుంచి ఇంత కీలక సమయంలో ఇలాంటి వ్యాఖ్యలు ఊహించలేదని వైసీపీ నేతలు చెప్పుకుంటున్నారు. అయితే వాస్తవానికి క్షేత్రస్థాయిలో జరుగుతున్న పరిణామాలకు జగన్ వ్యాఖ్యలు అద్దం పట్టేలా ఉన్నాయన్న చర్చ జరుగుతోంది.వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు కూడా ఇవాళ ఓ టీవీ ఛానల్ తో మాట్లాడుతూ డీజీపీ బదిలీ సహా ఈసీ తీసుకుంటున్న నిర్ణయాలు కూటమికి మేలు చేసేలా ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఓవైపు ఈసీకి విపక్షాలపై ఫిర్యాదులు చేసే విషయంలో ముందుంటున్న మల్లాది విష్ణు ఇలా బహిరంగంగానే ఈసీ నిర్ణయాల్ని తప్పుబట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది. అలాగే ఈసీ సాయంతో పథకాల నిధుల విడుదలను విపక్షాలు అడ్డుకుంటున్నాయని చెప్పడం చూస్తుంటే వాస్తవ పరిస్థితి అర్థమవుతోంది.మరోవైపు విపక్షాలు మాత్రం జగన్ వ్యాఖ్యలతో వైసీపీ ఓటమి తేలిపోయిందని ప్రచారం చేసుకుంటున్నాయి. గత ఎన్నికల సమయంలో తమకు పూర్తి స్థాయిలో అండగా ఉన్న ఈసీ.. ఈసారి మాత్రం విపక్షాలకు సహకరించడం అధికార పక్షానికి మింగుడు పడని అంశమే. బీజేపీతో పొత్తు పెట్టుకున్నా తాము అనుకున్న విధంగా రాష్ట్రంలో ఏదీ జరగడం లేదని ఇన్నాళ్లు నిరాశలో ఉన్న విపక్షాలకు జగన్ వ్యాఖ్యలు ఊరటనిచ్చేలా ఉన్నాయని చెప్తున్నారు.

# రైతులకు శుభవార్త... అకౌంట్లలో డబ్బులు జమ



హైదరాబాద్ : రైతులకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శుభవార్తను వినిపించింది. ఎప్పటినుంచో ఎదురుచూస్తున్న పెట్టుబడి సాయాన్ని రైతులకు అందచేసింది. రైతుబంధు నిధులను వ్యవసాయశాఖ విడుదల చేసింది.ఎన్నికల కోడ్ ముందు వరకు 5 ఎకరాల్లోపు రైతులకు నిధులు విడుదల చేయగా ఇప్పుడు 5 ఎకరాలపైన సాగుభూమి ఉన్నవారికి కూడా నిధులు విడుదలయ్యాయి. దీనికోసం ప్రభుత్వం రూ.2వేల కోట్ల నిధులను సమీకరించింది. రైతుల బ్యాంకు ఖాతాల్లోకి వ్యవసాయశాఖ నేరుగా డబ్బులు జమచేసింది.తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు భరోసా పేరుతో అన్నదాతలకు పెట్టుబడి సాయం కింద ఎకరాకు రూ.15వేల చొప్పున ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో హామీ ఇచ్చింది. దీనికి సంబంధించిన విధివిధానాలు పూర్తికాకపోవడంతో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు పథకాన్నే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తోంది. తాజాగా 5 ఎకరాలపైన ఉన్నవారికి కూడా పెట్టుబడి సాయం అందించింది.లోక్ సభ ఎన్నికల ప్రచారంలో భారత రాష్ట్ర సమితినేతలు రైతుభరోసా పథకానికి సంబంధించి రేవంత్ సర్కారుపై తీవ్ర విమర్శలు చేస్తున్న సంగతి తెలిసిందే. రైతుబంధు పథకాన్ని ఆపేశారని.. ఐదెకరాల వాళ్లకు మాత్రమే ఇస్తున్నారని.. మిగతా వారికి మొండిచెయ్యి చూపిస్తున్నారంటూ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. తొమ్మిదో తేదీలోపు అందరు రైతులు ఖాతాల్లో డబ్బులు జమచేస్తామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మాట ఇచ్చినట్లుగా ఈరోజు నిధులు విడుదల చేసింది.గతంలో అధికారంలో ఉన్న భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం చివరిసారిగా గత ఏడాది ఆగస్టులో వానాకాలం సీజన్‌కు మొత్తం 1,52,49,486.39 ఎకరాలకుగాను 68,99,976 మంది రైతులకు రూ.7,624.74 కోట్లు విడుదల చేసింది.

# సెక్స్ స్కాండల్ ఎఫెక్ట్, త్వరలో సీఎం, హెూం మంత్రి సీడీలు విడుదల ?, బాంబు పేల్చిన జారకిహెూళి !



న్యూఢిల్లీ : హాసన్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల వీడియోల పెన్ డ్రైవ్ లీక్ కేసు కర్ణాటకతో సహ దేశవ్యాప్తంగా పెను దుమారం రేపుతోంది. గోకాక్ సాహుకారు, మాజీ మంత్రి, బీజేపీ సిట్టింగ్ ఎమ్మెల్యే రమేష్ జారకిహెూళి లోక్ సభ ఎన్నికల పోలింగ్ జరుగుతున్న రోజే బాంబు పేల్చారు.మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి రమేష్ జారకిహెూళి కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హెూం మంత్రి డాక్టర్ జీ. పరమేశ్వర్ కు చెందిన ఇలాంటి సీడీలు త్వరలో విడుదల కావచ్చు అంటూ బాంబు పేల్చారు.సీఎం సిద్ధరామయ్య, కర్ణాటక హెూం మంత్రి పరమేశ్వర్ సీడీల గురించి ఆ రాష్ట్ర మాజీ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకుడు రమేష్ జారకిహెూళి ఇలాంటి వ్యాఖ్యలు చెయ్యడంతో ఆ రాష్ట్రంలోని ప్రజలు ఉలిక్కిపడ్డారు. హాసన్ జేడీఎస్ ఎంపీ ప్రజ్వల్ రేవణ్ణ కేసులో కర్ణాటక డీసీఎం డీకే శివకుమార్ ఆడియో కూడా ఉందని, నా అశ్లీల సీడీ విడుదల కేసులో కూడా డీకే శివకుమార్ ప్రత్యక్ష ప్రమేయం ఉందని, అందుకు సంబంధించిన ఆధారాలు తన దగ్గర ఉన్నాయని రమేష్ జారకిహెూళి ఆరోపించారు.ప్రజ్వల్ రేవణ్ణ అశ్లీల వీడియోలు ఇప్పుడు విడుదల అయ్యాయని, త్వరలో సీఎం సిద్ధరామయ్య, హెూం మంత్రి పరమేశ్వర సీడీలు కూడా బయటకు రావచ్చు అని, తాను మొదటి నుంచి ఇలాంటి సీడీలు విడుదల విషయంలో డీకే శివకుమార్ హస్తం ఉందని పదే పదే చెబితే అందరూ ఉపేక్షించారని, తన మాటలు విని ఆ రోజు నవ్వుకున్నారని రమేష్ జారికిహెూళి ఆరోపించారు. అయితే ఇప్పుడు ప్రజ్వల్ రేవణ్ణ సీడీల విడుదల వెనుక డీకే శివకుమార్ హస్తం ఉందని రమేష్ జారికిహెూళి ఆరోపించారు.ఏదో ఒకరోజు సీఎం సిద్ధరామయ్య, హెూం మంత్రి పరమేశ్వర్ సీడీలను కూడా డీకే శివకుమార్ విడుదల చేస్తారని, ఆ రోజు నేను చెప్పింది నిజం అని అందరూ నమ్ముతారని రమేష్ జారికిహెూళి అన్నారు. దయచేసి ముఖ్యమంత్రి సిద్దరామయ్య, హెూంమంత్రి పరమేశ్వర్ వీలైనంత త్వరగా ఈ విషయం గురించి క్షుణ్ణంగా ఆలోచించాలని, పార్టీలకు అతీతంగా నేను చెప్పిన విషయం గురించి ఆలోచించాలని మాజీ మంత్రి, బీజేపీ ఎమ్మెల్యే రామేష్ జారికిహెూళి సిద్దరామయ్యకు మనవి చేశారు.ప్రజ్వల్ రేవణ్ణ కేసులో డీకే శివకుమార్ ఆడియో విడుదల గురించి మాట్లాడుతూ ప్రజ్వల్ రేవణ్ణ కేసు విషయంలో డీకే శివకుమార్ పరోక్షంగా, నా సీడీ విడుదల విషయంలో డీకే శివకుమార్ ప్రత్యక్షంగాఇస్తానని,

# బొత్స జోరుకు కొండపల్లి బ్రేకులు..!



అమరావతి :ఏపీలో ఎన్నికల రాజకీయం హెూరాహెూరీగా మారుతుంది. పోలింగ్ సమయం దగ్గర పడుతున్న వేళ పార్టీలు అప్రమత్తమవుతున్నాయి. ఓటర్లను తమ వైపు తిప్పుకునే చివరి ప్రయత్నాలు ప్రారంభించారు.ముఖ్య నేతలు ప్రచారం హెూరెత్తిస్తున్నారు. విజయనగరం జిల్లాలో గజపతినగరం అసెంబ్లీ నియోజకవర్గంలో పోటీ ఉత్కంఠ పెంచుతుంది. జిల్లాలో బొత్స కుటుంబానికి చెక్ పెట్టేందుకు ఈ నియోజకవర్గంలో టిడిపి కొత్త వ్యూహాలతో ముందుకు వెళుతుంది.విజయనగరం జిల్లాలో పోటీ రసవత్తరంగా మారింది. 2019 ఎన్నికల్లో వైసిపి ఈ జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో విజయం సాధించింది. టిడిపికి బలమైన కేడర్ ఉన్న ఈ జిల్లాలో మెజార్టీ సీట్లు సాధించేందుకు ఆ పార్టీ వ్యూహం అమలు చేస్తుంది. జిల్లాలోని గజపతినగరం నియోజకవర్గంలో ఇప్పుడు లెక్కలు మారుతున్నాయి. ఇకనుంచి టిడిపి అభ్యర్థిగా బొత్స కుటుంబం నుంచి అప్పల నరసయ్య పోటీలో ఉన్నారు. టిడిపి నుంచి కొండపల్లి శ్రీనివాస్ బరిలో నిలిచారు. గతంలో ఇదే నియోజకవర్గం నుంచి టిడిపి ఐదు సార్లు గెలిచింది. ఎన్నారై కావటంతో పాటుగా ఉన్నత విద్యావంతుడు కావడం కొండపల్లి శ్రీనివాస్ కు స్థానికంగా ఆదరణ లభిస్తుంది. దీంతో పాటుగా పార్టీ ఓటింగ్, ప్రభుత్వంపై వ్యతిరేకత, మూడు పార్టీల ఓటింగ్ అదనపు అనుకూల అంశాలుగా కనిపిస్తున్నాయి. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న అప్పల నరసయ్య పైన స్థానికంగా వ్యతిరేకత ఉంది. అయినా ఆయనకే తిరిగి వైసిపి సీటు కేటాయించింది. నియోజకవర్గంలో ఐదేళ్లకాలంగా తన మార్పుగా చెప్పుకునే అంశం ఒకటి లేకపోవడం అప్పల నరసయ్యకు మైనస్ అయింది. సంక్షేమ పథకాలతో మాత్రమే ప్రచారం కొనసాగిస్తున్నారు. వైసీపీలో ఉన్న అసంతృప్తిని గుర్తించిన కొండపల్లి శ్రీనివాస్ వారిని తమ వైపు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యారు.పలువురిని టిడిపిలో ఆహ్వానించారు. గ్రామ గ్రామాన ఓటింగ్ శాతాన్ని పెంచుకునే విధంగా క్యాడర్ ను సమాయత్తం చేస్తున్నారు. గజపతినగరంలో టిడిపి అనుకూలత ఎక్కువగా ఉండటంతో మెజార్టీ పైనే ప్రస్తుతం కొండపల్లి శ్రీనివాస్ ఫోకస్ చేశారు. టిడిపికి మద్దతుగా జనసేన బీజేపీ శ్రేణులు సహకారం అందిస్తున్నాయి. ఎన్ఆర్ఐ కావడంతో పార్టీ అధికారంలోకి వస్తే కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఉపాధి అవకాశాల పైన శ్రీనివాస్ ప్రధానంగా ప్రచారం చేస్తున్నారు. నియోజకవర్గంలో స్థానికంగా ఉన్న యువతతో పాటుగా ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన నియోజకవర్గం ఓటర్లు సైతం శ్రీనివాస్ కు మద్దతు ప్రకటిస్తున్నారు. స్థానికంగా నియోజకవర్గ అంశాలపైనే ప్రధానంగా వివరిస్తున్న శ్రీనివాస్ తాను గెలిచిన తర్వాత తీసుకొచ్చే మార్పుల పైన ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. ఇప్పటికే గజపతినగరంలో కొండపల్లి శ్రీనివాస్ కు అనుకూలత ఉందని ప్రచారం స్థానికంగా బలంగా వినిపిస్తుంది.పాజిటివ్ టాక్ తో టిడిపి అభ్యర్థి చివరి ఐదు రోజులు ప్రచారం వేగం పెంచారు. ఈ ఐదు రోజులే ఎన్నికలకు కీలకం కావడంతో వైసిపి ఎత్తుగడలను తిప్పికొట్టేందుకు వ్యూహాలు అమలు చేస్తున్నారు. ప్రతి గ్రామంలోనూ ఎలక్షన్ నిర్వహణ సమయంలో ఏ రకంగా వ్యవహరించాలని దేశం చేస్తున్నారు. పూర్తిగా పాజిటివ్ ఓటింగ్ పైనే కొండపల్లి శ్రీనివాస్ ఎన్నికల బరిలో ముందుకు సాగుతున్నారు. అప్పల నరసయ్య ప్రత్యేకంగా నియోజకవర్గ కోసం తాను ఏం చేశాను అనేది చెప్పుకోలేని పరిస్థితిలో ఉండటం శ్రీనివాస్ కు బలంగా మారింది. నియోజకవర్గంలో తాను గెలిస్తే మార్పు తీసుకువస్తానని.. తనకు స్పష్టమైన విజన్ ఉందని ఓటర్లకు వివరిస్తున్నారు. అదే సమయంలో జిల్లాలో తమకు తిరుగులేదని భావిస్తున్న బొత్స కుటుంబానికి షాక్ ఇచ్చేందుకు గజపతినగరం ఓటర్లు సిద్ధంగా ఉన్నారు. ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ కొండపల్లి శ్రీనివాస్ విజయం వైపు అడుగులు వేస్తున్నారని ప్రచారం జరుగుతుంది. దీంతో, విజయనగరం ఎన్నికల ఫలితం పైన ఆసక్తి కొనసాగుతుంది.

# ఈసీ నిర్ణయాల వెనుక కుట్ర: సజ్జల సంచలన వ్యాఖ్యలు!



అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గర పడుతుంది. దీంతో అన్ని రాజకీయ పార్టీలు దూకుడుగా ఎన్నికల ప్రచారాన్ని సాగిస్తున్నాయి. ఇదే సమయంలో షెడ్యూల్ వచ్చిన నాటినుండి నేటి వరకు వైసిపి ప్రభుత్వ హయాంలో పనిచేస్తున్న ఏపీలో ఉన్నతాధికారులను బదిలీ చేయడం వైసిపికి ఒకరకంగా మింగుడు పడని అంశం.

**ఈసీ తీరుపై వైసీపీ ఆగ్రహం**

ఇక ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమ పథకాల నిధుల విడుదలకు ఈసీ అనుమతి ఇవ్వకపోవడంతో ఈసీ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తుంది వైసిపి. ప్రస్తుతం కొనసాగుతున్న పథకాలను ఎన్నికల ప్రక్రియ ముగిసేవరకు నిలుపుదల చెయ్యమని ఈసీ ఆదేశించింది. దీంతో వైసీపీ నేతలు ఎన్నికల కమీషన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**ఈసీ నిర్ణయాల వెనుక కుట్ర**

తాజాగా ఈ విషయంపై ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ ఏపీలో సంక్షేమ పథకాల నిధుల విడుదలకు ఎన్నికల కమీషన్ ఎందుకు అనుమతి ఇవ్వడం లేదని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రంలో ఇన్పుట్ సబ్సిడీ స్కీమ్ కు ఈసీ అనుమతి ఇచ్చిందని, ఏపీలో మాత్రం ఎన్నికల కమిషన్ ఎందుకు ఇంత వివక్ష చూపుతోందని ప్రశ్నించారు. ఈసీ నిర్ణయాల వెనుక కుట్ర ఉందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు.

**ఏపీలో రైతులకు, విద్యార్థులకు నిధులు అందకుండా నిలిపివేత నిర్ణయం**

ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు సంక్షేమ పథకాల నిధులు విడుదలకు ఈసీ నో చెప్పిందని, ఇది ఏ మాత్రం ఆమోదయోగ్యం కాదని సజ్జల రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి చేయూత, ఇన్పుట్ సబ్సిడీ, విద్యా దీవెన, ఇక ఆసరా కూడా అందరికీ అందలేదని అన్నారు. ఈ సమయంలో ఏపీలో విద్యార్థులకు, రైతులకు సకాలంలో పథకాలు అందకుండా నిలిపి వేస్తున్నారని, ఇవన్నీ రెగ్యులర్ గా ఇచ్చే పథకాలేనని పేర్కొన్నారు.

**తెలంగాణాకు ఒక న్యాయం.. ఏపీకి మరో న్యాయమా?**

తెలంగాణ రాష్ట్రానికి ఒక న్యాయం ఏపీకి మరో న్యాయమా అంటూ సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. దీని వెనుక ఏదో కుట్ర ఉందని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. కూటమి నేతల ఒత్తిడితోనే ఈసీ ఈ నిర్ణయం తీసుకుందని సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు . ఇవి కొత్తగా పెట్టిన పథకాలు కాదని, రాష్ట్రంలో గత ఐదేళ్లుగా అమలులో ఉన్న పథకాలని, వాటిని ఇప్పుడు సడన్ గా ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నిలుపుదల చేయాలన్న ఈసీ ఆదేశం విస్మయాన్ని కలిగిస్తుంది అన్నారు.

# ఏపీలో ఉద్యోగుల ఓటుకు నోటుపై ఈసీ ఆగ్రహం - తీవ్ర హెచ్చరిక..!




అమరావతి : ఏపీలో ఎన్నికల పోలింగ్ కు మరో ఆరు రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ఇప్పటికే రాష్ట్రంలో హెూం ఓటింగ్ పూర్తి కాగా.. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగుల ఓటింగ్ కొనసాగుతోంది.అయితే ఇందులో ఉద్యోగులు చాలా చోట్ల ఓటుకు నోటు తీసుకుంటున్న ఘటనలు వెలుగుచూస్తున్నాయి. దీనిపై రాజకీయ పార్టీల్లోనూ తీవ్ర చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఉద్యోగుల ఓటుకు నోటు వ్యవహారంపై ఈసీ ఇవాళ ఆగ్రహం వ్యక్తం చేసింది.ఏపీలో చాలా మంది ఉద్యోగులు ఓటుకు నోటు తీసుకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ఇవాళ తెలిపారు. ఇది చాలా దారుణం అన్నారు. పోస్టల్ బ్యాలెట్ పద్ధతిలో ఓటు వేసేందుకు 3.2 లక్షల మంది ఉద్యోగులకు అనుమతి ఇచ్చినట్లు ఆయన వెల్లడించారు. హెూం ఓటింగ్ కు 28 వేల మంది దరఖాస్తు చేసుకున్నారన్నారు.అత్యవసర సర్వీసులు కింద 31,000 మందికి అవకాశం ఇచ్చినట్లు తెలిపారు. పోలీసులు 40 వేలు కూడా కలుపుకుంటే 4.3 లక్షల మంది ఇలా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తున్నట్లు మీనా పేర్కొన్నారు.ఇందులో 3 లక్షల 3 వేల మంది ఇప్పటివరకూ ఓటు వేశారని ఎన్నికల ప్రధానాధికారి తెలిపారు. పలు కారణాల తో ఓటు వేయలేని వారి కోసం ఈ రోజు,రేపు మరో అవకాశం ఇచ్చామన్నారు. ఓటు వేయలేకపోయిన ఉద్యోగులు వారు సొంత నియోజకవర్గానికి వెళ్లి పోస్టల్ ఓటు వేయవచ్చన్నవారు. అయితే పోస్టల్ బ్యాలెట్ వేసే వారికి నగదు పంపిణీ చేస్తున్నట్లు ఫిర్యాదు వచ్చిందన్నారు. ఉద్యోగులు నగదు తీసుకోవడం చాలా దారుణమని ఆయన తెలిపారు. పశ్చిమ గోదావరిలో నగదు పంపిణీ చేస్తున్న నలుగురిని అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు.ఒంగోలులో యూపీఐ ద్వారా కొంతమంది ఉద్యోగులకు నగదు పంపిణీ చేసినట్లు తమ దృష్టికి వచ్చిందని సీఈవో తెలిపారు.ఈ విషయాన్ని సీరియస్ గా తీసుకున్నట్లు తెలిపారు.

# కూటమికి దెబ్బ..పవన్ కి మాత్రమే అండ..!

అమరావతి : ఆంధ్రప్రదేశ్లోని ఎన్నికల పోలింగ్ దగ్గర పడుతున్న కొద్దీ అభ్యర్థులలో ఆందోళన పార్టీ అధినేతలలో టెన్షన్ నెలకొంటోంది.. ముఖ్యంగా జనసేన అధ్యక్షుడు పవన్ కళ్యాణ్ తరపున చిరంజీవి ప్రచారం చేస్తారని గత కొద్దిరోజులుగా వార్తలైతే వినిపిస్తున్నాయి..అయితే ఇప్పుడు తాజాగా చిరంజీవి అయితే ప్రచారంలోకి రాలేదు కానీ తన తమ్ముడికి సపోర్ట్ చేయమంటూ ఒక వీడియో ద్వారా వెల్లడించారు.. పవన్ కళ్యాణ్ ఈసారి పిఠాపురం నుంచి పోటీ చేయబోతున్నారు. ఆయనకు ఓటు వేసి గెలిపించాలంటూ చిరంజీవి పిఠాపురం ప్రజలను కూడా వేడుకుంటున్నారు.పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చి అధికారం చేపట్టకముందే ఎంతో మంది రైతులకు సహాయం చేశారు తనకంటే జనం గురించి ఎక్కువగా ఆలోచించే మనస్తత్వం తన తమ్ముడు పవన్ కళ్యాణ్ కి ఉందంటూ చిరంజీవి వివరించారు.. మృత్యుకారులతో పాటు ఎందరికో సహాయం చేసిన నాయకుడు పవన్ కళ్యాణ్ ఇలాంటి నాయకుడే జనాలకు కావాల్సింది అంటూ వివరించారు.. ఒక రకంగా చెప్పాలి అంటే పవన్ కళ్యాణ్ సినిమాలలోకి ఇష్టం లేకుండానే వచ్చారు.. కానీ రాజకీయాలలోకి మాత్రం తను ఇష్టపూర్వకంగానే వచ్చారని వెల్లడించారు.ఏ తల్లికైనా తన కొడుకు కష్టపడుతూ ఉంటే చాలా బాధపడుతూ ఉంటారు.. అలా తన తల్లి కూడా తన తమ్ముడు కష్టపడుతూ ఉంటే చాలా బాధపడింది..కానీ అమ్మకు ఒకే మాట చెప్పాము నీ కొడుకు ఎంతోమంది తల్లుల కోసం వారి బిడ్డల యొక్క భవిష్యత్తు కోసమే ఇలాంటి యుద్ధంలో అడుగు పెట్టారని.. వారు పడుతున్న బాధ కంటే మనం పడే బాధ గొప్పది కాదు అంటూ చిరంజీవి వెల్లడించారు.. తాను బలంగా నమ్మిన సిద్ధాంతం కోసమే పవన్ కళ్యాణ్ రాజకీయాలలోకి వచ్చారని ప్రజల సేవకుడిగా.. సైనికుడిగా నిలబడతారని నమ్మకం తనకు ఉందని తెలిపారు. కేవలం పిఠాపురం ప్రజలకు మాత్రమే విన్నవించుకుంటున్నాను గాజు గ్లాస్ కు ఓటు వేసి గెలిపించండి అంటూ చిరంజీవి తన ట్విట్టర్ నుంచి వీడియో ద్వారా వెల్లడించారు. కానీ ఇక్కడ కూటమి గురించి మాత్రం చిరంజీవి అసలు మాట్లాడలేదు కేవలం తన తమ్ముడిని గెలిపించాలని మాత్రమే విన్నవించుకున్నారు.

# నారా లోకేష్కు ఛాన్స్ ఇచ్చిన ప్రధాని మోడీ.. అసలు దీని వెనుక కథ ఇదే!




అమరావతి : ఏపీలో లోక్సభ, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతున్నాయి. అధికారాన్ని నిలబెట్టుకునేందుకు ఓ వైపు వైసీపీ, ఎలాగైనా మరోసారి అధికారంలోకి రావాలని టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి హెూరాహెూరీగా తలపడుతున్నాయి.కూటమి నేతలు ప్రచార సభలతో ఏపీలో ప్రజల దృష్టిని తమ వైపునకు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఓ వైపు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ విడివిడిగా, ఉమ్మడిగా రాష్ట్రం నలుమూలలా ప్రచారం చేస్తున్నారు. వీరికి తోడు బీజేపీ జాతీయ స్థాయి నేతలు సైతం రాష్ట్రానికి తరలి వస్తున్నారు. ఇటీవల ఏపీలో అమిత్ షా పలు ప్రచార సభల్లో పాల్గొన్నారు. తాజాగా ప్రధాని మోడీ సుడిగాలి పర్యటనలు చేపట్టారు. రాజమండ్రిలోనూ, అనకాపల్లిలోని రాజకీయ సభలకు హాజరై ప్రసంగించారు. రాజమండ్రి సభలో మోడీతో పాటు పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పాల్గొన్నారు. ఇక అనకాపల్లి సభలో చంద్రబాబు, నాగబాబు మోడీతో పాటు పాల్గొన్నారు. అయితే ఈ సభల్లో జగన్ ప్రభుత్వ వైఖరిని ప్రధాని మోడీతో పాటు కూటమి నేతలు తూర్పారబట్టారు. ఆ సమయంలో ఆసక్తికర పరిణామం జరిగింది. చంద్రబాబు కంటే ఆయన కుమారుడు లోకేష్కు ప్రధాని మోడీ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. దీనికి సంబంధించిన ఆసక్తికర విషయాలిలా ఉన్నాయి.జనసేన అధినేత పవన్, టీడీపీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్తో కలిసి తొలుత సోమవారం రాజమండ్రి సమీపంలోని సభలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఆ సమయంలో ముందుగా లోకేష్ మాట్లాడిన తర్వాత మోడీ మాట్లాడారు. ఇక ఆ సభలో మోడీని లోకేష్ ఆకాశానికి ఎత్తేశారు. ఓ వైపు దేశం మోడీ నాయత్వంలో ముందుకు వెళ్తుంటే రాష్ట్రంలో జగన్ నాయకత్వంలో అభివృద్ధి అధోగతి పాలైందన్నారు. జగన్పై విమర్శలతో లోకేష్ విరుచుకుపడ్డారు. ప్రధాని మోడీ సైతం ఏపీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందన్నారు. అనంతరం అనకాపల్లి సభలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఆ సభలో చంద్రబాబు, నాగబాబు సైతం ఉన్నారు. ఇక దేశవ్యాప్తంగా ఎన్నికల ప్రచారంలో బిజీబిజీగా గడుపుతున్న ప్రధాని మోడీ కీలక నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి సభలో చంద్రబాబు కంటే ముందు ప్రసంగించారు. అనంతరం ప్రజలంతా చంద్రబాబు ప్రసంగం విని వెళ్లాలని కోరారు. తనకు బిజీ షెడ్యూల్ కారణంగా త్వరగా వెళ్తున్నట్లు చెప్పారు. ఈ ప్రకారం చూస్తే లోకేష్ ప్రసంగించడానికి అవకాశమిచ్చిన ప్రధాని మోడీ చంద్రబాబుకు మాత్రం ఆ అవకాశం ఇవ్వలేదు. దీంతో లోకేష్కు ప్రధాని మోడీ ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారని రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది.

# జగన్ వచ్చినా.. బాబు గెలిచినా.. పెనం మీద నుంచి పొయ్యిలోకే?

అమరావతి : ఏపీలో పరిస్థితి చూస్తుంటే ఈ సారి హెూరాహెూరీ పోరు తప్పేలా లేదు. పోలింగ్ టైం కూడా దగ్గర పడుతుంది. పట్టుమని వారం రోజుల సమయం మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో రెండు పార్టీలు అధికారమే లక్ష్యంగా మ్యానిఫెస్టోలు విడుదల చేశాయి.జగన్ తాను చేయగలిగింది ఇదే అంటూ పాత పథకాలకు కొంత నగదు అదనం చేసి ప్రకటించారు.చంద్రబాబు చూస్తే ఆకాశమే హద్దు అన్నట్లుగా అన్ని వర్గాలకు హామీలను ఇబ్బడి ముబ్బడిగా ప్రకటించేశారు. దీంతో ఎవరు గెలుస్తారు అంటే మళ్లీ సస్పెన్స్ గానే మారింది. ఎందుకంటే ఇద్దరి మ్యానిఫెస్టోల్లో అభివృద్ధి కన్నా కూడా సంక్షేమమే ఎక్కువగా కనిపిస్తోంది. దీనితోనే ఓట్ల పంట పండిచుకోవాలని ఆశ ఆరాటం రెండూ ఉన్నాయి. ప్రజలు కూడా ప్రభుత్వాన్ని ఎలా నడుపుతారు.. అభివృద్ధి వంటి అంశాలను పట్టించుకోవడం లేదు. ఎవరు అయితే సంక్షేమ పథకాలు ఎక్కువ ఇస్తారో వారి వైపే ఉంటాం అని చెబుతున్నారు.ఇదిలా ఉండగా.. ఎవరు అధికారంలోకి వచ్చినా సరే ప్రభుత్వం నడపాలంటే చాలా ఇబ్బంది పడాల్సి వస్తుంది అంటున్నారు విశ్లేషకులు. ఎందుకంటే వీరి ఇచ్చిన హామీలకు రాష్ట్ర ఖజానా సరిపోయేలా లేదు. ఇక ఈ విషయంలో చంద్రబాబు కంటే జగన్ కాస్తా బెటర్ గా కనిపిస్తున్నారు. ఎందుకంటే గతంలో అమలు చేసిన పథకాలే కాబట్టి పెద్దగా రిస్క్ ఉండదు.కానీ చంద్రబాబు అలా కాదు. రూ.4వేల పింఛన్ అధికారంలోకి వచ్చిన తొలి నెల నుంచే.. 66లక్షల మందికి ఇవ్వాలి. ఇక వాలంటీర్లు రూ.10 వేల చొప్పున 2.50లక్షల మందికి ఇవ్వాలి. తల్లికి వందనం పేరిట అందరికీ, ఉచిత బస్సు ప్రయాణం, ఇంటికి మూడు సిలిండర్లు ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద లిస్టే అవుతుంది. మొత్తం మీద చూస్తే రూ.లక్షల కోట్ల వ్యవహారంలా మారుతుంది. ఒకవేళ జగన్ అధికారంలోకి వస్తే చంద్రబాబు కూటమిలో ఉన్నారు కాబట్టి కేంద్రం నుంచి నిధులు రాకుండా జగన్ ని అష్టదిగ్బంధనం చేస్తే .. ఆయన కూడా ప్రభుత్వాన్ని నడపడంలో ఎదురీదాల్సి వస్తోంది. మొత్తం మీద ఈ ఎన్నికల్లో గెలిచిన విజేతకు రాష్ట్రాన్ని నడపడం అంత సులభం కాదని అర్థం అవుతుంది.

# బ్రిటీష్ సైన్యాన్ని వణికించిన మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు ..

అమరావతి : స్వాతంత్ర్యోద్యమ చరిత్రలో తెల్ల దొరలకు సింహస్వప్నంగా నిలిచిన పోరాట యోధుల్లో అల్లూరి సీతారామరాజు ఒకరు. అల్లూరి జరిపిన సాయుధ పోరాటం స్వాతంత్ర్యోద్యమంలో ఓ అధ్యాయం.స్వాతంత్ర్యం పొందటానికి సాయుధ పోరాటం ఒక్కటే అని నమ్మిన అల్లూరి.. తన పోరాట పటిమతో బ్రిటిష్ సైన్యాన్ని వణికించారు. మన్యం ప్రాంతంలో గిరిజనులను సమీకరించి బ్రిటీష్ ప్రభుత్వంపై తిరుగుబాటు చేసి.. కొన్నేళ్లపాటు సమరశీల ఉద్యమాలకు అల్లూరి సీతారామరాజు నాయకత్వం వహించారు. తనను నమ్ముకున్న ప్రజల కోసం సాగించిన పోరాటంలో 1924మే 7న అల్లూరి శాశ్వత నిద్రలోకి వెళ్లిపోయారు. నేడు అల్లూరి సీతారామరాజు వర్ధంతి సందర్భంగా ప్రత్యేక కథనం..మన్యంలో పోరాట వీరులను తీర్చిదిద్ది.. బ్రిటీష్ వారికి ఎదుర్కొడ్డి పోరాటంచేసి వారిని గడగడలాడించిన అల్లూరి సీతారామరాజు జీవితం స్ఫూర్తి దాయకం. విశాఖ జిల్లా పాండ్రంగిలో 1897 జూలై 4న అల్లూరి జన్మించారు. ఆయన స్వగ్రామం పశ్చిమ గోదావరి జిల్లా మోగల్లు. వారిది దిగువ మధ్య తరగతి కుటుంబం. గోదావరిజిల్లాల పరిధిలోని నరసాపురం, రాజమహేంద్రవరం, రామచంద్రాపురం, తుని, కికానాడ సహా పలు చోట్ల ఆయన విద్యాభ్యాసం సాగింది. అయితే, అల్లూరి సీతారామరాజు ఆరో తరగతి చదువుతున్న సమయంలో కలరా వ్యాధితో ఆయన తండ్రి 1908లో మరణించారు. తండ్రి మరణం తరువాత అల్లూరి విద్యాభ్యాసం ముందుకు సాగలేదు. ఆ తరువాత ధ్యానంలోకి వెళ్లిపోవాలనే లక్ష్యంతో 1916లో అల్లూరి ఉత్తరాది పర్యటనకు వెళ్లారు. వివిధ పుణ్యక్షేత్రాలు సందర్శించారు. తీర్థ యాత్రలు చేసి 1918లో తిరిగి సొంతగడ్డకు అల్లూరి చేరుకున్నారు.1919 నుంచి ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనులకు జరుగుతున్న అన్యాయన్ని పై పోరాటం మొదలు పెట్టిన అల్లూరి.. ఇరవై ఏళ్ల వయస్సు నిండకుండానే అడవి బాటపట్టాడు. స్థానికులతో కలిసి గిరిజనులపై సాగుతున్న బ్రిటీష్ అధికారుల దౌర్జన్యాలపై అల్లూరి తిరుగుబాటు చేశారు. కొద్దికాలంలోనే అల్లూరికి



ప్రజల్లో ఆదరణ పెరిగి ఉద్యమ తీవ్రరూపం దాల్చింది. పోరాటం ఉధృతంగా సాగుతున్న క్రమంలో మంప కొలనులో స్నానం చేస్తుండగా 1924 మే7న బ్రిటీష్ సైన్యానికి అల్లూరి పట్టుబడ్డారు. మేజర్ గుడాల్ అనే అధికారి అల్లూరిని చెట్టుకు కట్టేసి కాల్చి చంపినట్లు చరిత్రకారులు చెబుతారు. అల్లూరి మృతదేహాన్ని కృష్ణదేవిపేటకు తరలించి అక్కడే దహన సంస్కారాలు చేశారు. అల్లూరి పట్టుబడిన చోట స్మారక ప్రాంతాన్ని ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో అనేక ప్రాంతాల్లో అల్లూరి విగ్రహాలు ప్రతిష్టించారు.1986లో అల్లూరి సీతారామ రాజు స్మారక స్టాంపును ఇండియా పోస్ట్ విడుదల చేసింది. 2022లో సీతారామరాజు 125వ జయంతి సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం లో ఏర్పాటు చేసిన అల్లూరి 30 అడుగుల కాంస్య విగ్రహంను ప్రారంభించారు. ఏపీ ప్రభుత్వం ఉమ్మడి విశాఖ జిల్లాలోని కొన్ని ప్రాంతాలను కలిపి జిల్లాను ఏర్పాటు చేసింది.. ఆ ప్రాంతానికి అల్లూరి సీతారామరాజు జిల్లాగా నామకరణం చేసింది.

# నా బిడ్డను జైల్లో పెట్టినా భయపడను, లొంగిపోయే ప్రసక్తి లేదు – కేసీఆర్



హైదరాబాద్ : నా బిడ్డను జైల్లో పెట్టినా భయపడను, లొంగిపోయే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్. లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ లకు ఓటర్లు బుద్ధి చెప్పాలని.బీఆర్ఎస్ కు పట్టం కట్టాలని కేసీఆర్ కోరారు. తెలంగాణ బలం, గళం, శక్తి బీఆర్ఎస్ అన్న కేసీఆర్.. బీఆర్ఎస్ కు శక్తి ఉంటేనే తెలంగాణకు శక్తి ఉంటుందని అన్నారు. నిజామాబాద్ లో కార్నర్ మీటింగ్ లో కేసీఆర్ మాట్లాడారు."బీజేపీ ఎంపీని గెలిపిస్తే ఏ పనీ కాలేదు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ కాలేదు. కానీ దేశ్ కా సత్యనాష్ అయింది. మోదీ ప్రధాని అయితే ఇంటికి 15 లక్షలు ఇస్తా అన్నాడు.. మీకు మాత్రం 30 లక్షలు బీజేపీ ఎంపీ ఇచ్చాడట.. వచ్చాయా? మన గోదావరి మనకే ఉండాలంటే బీఆర్ఎస్ గెలవాలి. నిజామాబాద్ జిల్లా పరిషత్ ను మొట్టమొదటిసారి గెలిపించారు. జిల్లాకో నవోదయ పాఠశాల ఇవ్వాల్సి ఉండగా ఒక్కటి కూడా ఇవ్వలేదు. ఒక్క మెడికల్ కాలేజీ కూడా ఇవ్వలేదు.కరెంటు కోతలు వచ్చాయి. మిషన్ భగీరథ నీళ్లు పోయాయి. 5 నెలల్లో అరచేతిలో వైకుంఠం చూపారు. ఆరు పథకాలు రాలేదు. రైతుబంధు రాలేదు. పరిశ్రమలు తరలిపోయే పరిస్థితి వచ్చింది. నేను రోడ్డు మీదికి రాగానే రైతుబంధు పడుతోంది. తెలంగాణ బలం, గళం, శక్తి బీఆర్ఎస్. బీఆర్ఎస్ కు శక్తి ఉంటేనే తెలంగాణకు శక్తి ఉంటుంది.2 లక్షల రుణమాఫీ వచ్చేదాకా కొట్లాడదాం. రేవంత్ రెడ్డికి దేవుడి గుళ్ల మీద ఓట్లు, కేసీఆర్ కు తిట్లు తప్ప వేరే పని లేదు. బీజేపీ వారు చెప్పేదంతా ట్రాష్. ఇక్కడి బీజేపీ ఎంపీ చాలా ఖతర్నాక్. ఈసారి ఖచ్చితంగా ఓడించాలి. ముస్లిం మైనారిటీలు ఆలోచించాలి. మీరు సరైన నిర్ణయం తీసుకోకుంటే బీజేపీ వారు గెలుస్తారు. యువకులు ఆవేశంతో ఓటు వేయకుండా విజ్ఞతతో ఆలోచించాలి. నేను హిందువునే. కానీ అన్ని వర్గాల కోసం పని చేస్తా. నా బిడ్డ కవితను జైల్లో పెట్టినా భయపడను. లొంగిపోయే ప్రసక్తి లేదు. మోదీకి 250 వస్తే మస్తు. మనం రాష్ట్రంలోని అన్ని సీట్లు గెలిస్తే నిర్ణయాత్మక శక్తిగా ఉంటాం" అని కేసీఆర్ అన్నారు.

# మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల సూపర్ నిర్ణయం..

హైదరాబాద్ : ప్రపంచ వ్యాప్తంగా ఐటీ సేవలను తక్కువ ఖర్చుకు అందించటంలో భారత టెక్ కంపెనీలు సఫలమయ్యాయి. ఈ రంగంలో పోటీ ఎక్కువగా ఉన్నప్పటికీ యూఎస్, యూరోపియన్ మార్కెట్లకు ఇండియన్ ఐటీ కంపెనీలు క్లయింట్లను అధికంగానే కలిగి ఉన్నాయి.భారతదేశం గ్లోబల్ టెక్ కంపెనీలకు గుండె లాంటిది. పైగా ప్రపంచ టెక్ కంపెనీలకు తమ ఆఫీసు కార్యకలాపాలు ఏర్పాటు చేసుకునేందుకు ఉత్తమమైన నగరంగా హైదరాబాద్ చాలా కాలంగా కొనసాగుతోంది. గతంలో బెంగళూరు ఈ స్థానాన్ని ఆక్రమించినప్పటికీ.. యువ టెక్కీల లభ్యత, ప్రభుత్వ ప్రోత్సాహకాలు, కనెక్టివిటీ, పుష్కలంగా నీటి వనరుల లభ్యత, నివాసయోగ్యమైన నగరంగా హైదరాబాద్ మెరుగుపడిన వేళ తెలంగాణ వైపు ప్రపంచ టెక్ కంపెనీల చూపు ఉంది.ఈ పరిస్థితిలో విదేశీ టెక్ కంపెనీలు ఇండియాలో కార్యకలాపాలను వేగంగా విస్తరిస్తున్నాయి. ఒకటి తర్వాత మరొకటి క్యూ కడుతున్న వేళ డిజిటల్ సేవలకు రోజురోజుకూ పెరుగుతున్న సమర్థవంతమైన డేటా సెంటర్ల అవసరం పెరిగిపోతోంది. ఈ క్రమంలో క్లౌడ్ సర్వీస్ ప్రొవైడర్లందరూ తమ డేటా సెంటర్లను విస్తరిస్తున్నాయి. భారతీయ ఐటీ పాలసీ ప్రకారం దేశంలోని ప్రజల డేటా ఇక్కడి సర్వర్లలోనే నిక్షిప్తం చేయాల్సి ఉన్నందున దేశంలో డేటా సెంటర్ల నిర్మాణం శరవేగంగా కొనసాగుతోంది.ఈ పరిస్థితుల్లో అమెరికా టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ సైతం తెలంగాణలో తన సొంత డేటా సెంటర్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. భారత సంతతి సీఈవో సత్య నాదెళ్ల నేతృత్వంలోని కంపెనీ హైదరాబాద్లో దాదాపు రూ.267 కోట్ల విలువైన 48 ఎకరాల భూమిని కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. రంగారెడ్డి జిల్లాలో ల్యాండ్ హెూల్సేల్ వ్యాపారి సాయి బాలాజీ డెవలపర్స్ నుంచి దీనిని కొనుగోలు చేసినట్లు వెల్లడైంది. మైక్రోసాఫ్ట్ తన డేటా సెంటర్ వ్యాపారాన్ని విస్తరణ ప్రణాళికలకు ఇది అద్దం





పడుతోంది. ఈ ప్రాంతంలో అతిపెద్ద డేటా సెంటర్లలో ఒకదానిని నిర్మించాలని భావిస్తున్నట్లు సమాచారం. డేటా సెంటర్లను ఏర్పాటు చేస్తున్న ప్రాంతం హైదరాబాద్ నగరానికి దాదాపు 40 కిలోమీటర్ల దూరంలో ఉందని సమాచారం.హైదరాబాద్ డేటా సెంటర్ను మైక్రోసాఫ్ట్ డేటా సెంటర్ నెట్వర్క్కు అనుసంధానం చేస్తారు. ఇది ముంబై, చెన్నై, పూణె ప్రాంతాల్లో గత ఐదేళ్లుగా పనిచేస్తోంది. ముఖ్యంగా డేటా సెంటర్ వ్యాపారం కోసం మైక్రోసాఫ్ట్ హైదరాబాద్లో మరో రెండు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు సమాచారం. ప్రస్తుతం దేశంలో కొనసాగుతున్న డిజిటల్ రెవల్యూషన్ కారణంగా ప్రజలు పెద్ద ఎత్తున డేటా వినియోగించటం, క్లౌడ్ సేవలకు డిమాండ్ పెరగటంతో ఈ రంగంపై అదానీ, రిలయన్స్ వంటి భారతీయ వ్యాపార సంస్థలు తమ పెట్టుబడులను పెట్టిన సంగతి తెలిసిందే. ఇండియాలో డేటా సెంటర్ల వ్యాపారం రాకెట్ వేగంతో వృద్ధి చెందుతోంది. బెంగళూరు, నోయిడాతో పాటు.. మైక్రోసాఫ్ట్ ప్రస్తుతం హైదరాబాద్లో తన అతిపెద్ద డెవలప్మెంట్ సెంటర్ను 54 ఎకరాల్లో నిర్వహిస్తోంది.

# 1600 అడుగుల వంతెనకు రూ.91 వేల కోట్లా.. హేళన చేస్తున్న అమెరికా వ్యాపారవేత్తలు



హైదరాబాద్ : మెట్రో ప్రాజెక్టు ఖర్చు దాదాపు 780 మిలియన్ డాలర్లు.. దిల్లీ మెట్రో ఖర్చు బిలియన్ డాలర్ల వరకు ఉంటుంది. కానీ, అమెరికాలో ఓ చిన్న కనెక్టింగ్ వంతెన నిర్మాణానికి ఎంత ఖర్చయిందో తెలుసా..?ఏకంగా 11 బిలియన్ డాలర్లు. అంటే మన దేశీయ కరెన్సీ ప్రకారం రూ.91 వేల కోట్లు. దీని నిర్మాణానికి దాదాపు దశాబ్ద సమయం పట్టింది. ఈ విషయాన్ని కాలిఫోర్నియా హైస్పీడ్ రైల్ సంస్థ ట్వీట్ చేయగా.. ఇప్పుడది ఇంటర్నెట్లో వైరల్గా మారింది.అమెరికాలో కాలిఫోర్నియా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర విమర్శలు ఎదుర్కొంటోంది. ఎందుకంటే ఓ చిన్న ప్రాజెక్టుకు భారీగా డబ్బు వృథా చేసి.. దానిని గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడమే ఇందుకు కారణం. 11 బిలియన్ డాలర్ల వ్యయంతో తొమ్మిదేళ్లపాటు తిప్పలు పడి 1600 మీటర్ల పొడవైన హైస్పీడ్ రైలు వంతెన నిర్మాణం పూర్తి చేసింది. "ఫ్రెస్నో రివర్ వయాడెక్ట్ను గతేడాది పూర్తి చేశాం. రాష్ట్రంలోని బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్టులోని ఓ చిన్న భాగం ఇది. శాన్ ఫ్రాన్సిస్కో – లాస్ ఏంజెల్స్లను ఇది కనెక్ట్ చేస్తుంది" అని సామాజిక మాధ్యమం ఎక్స్లో పేర్కొంది.పారిశ్రామికవేత్త ఎలాన్ మస్క్ ఎక్స్లో స్పందిస్తూ తీవ్ర నిరాశ వ్యక్తంచేశారు. ఈ ప్రాజెక్టు గురించి స్పందిస్తూ చాలా విచారకరం అంటూ ఏడుస్తున్న ఎమోజీని పోస్టు చేశారు. వాస్తవానికి ఈ బుల్లెట్ రైలు ప్రాజెక్టు రద్దయ్యే అవకాశాలున్నాయి.మరోవైపు డాజీకాయిన్ వ్యవస్థాపకుడు బిల్లి మార్కస్ స్పందిస్తూ " 1600 అడుగుల హైస్పీడ్ రైలు వంతెనను 9 ఏళ్లలో 11 బిలియన్ డాలర్లు వెచ్చించి నిర్మించారు. ఈ దూరం నడుచుకొంటూ దాటడానికి 5 నిమిషాల సమయం పడుతుంది. అంతమాత్రానికి హైస్పీడ్ రైలు చాలా పెద్ద విషయం" అంటూ వెటకారంగా పోస్టు చేశారు. మరోవైపు బుల్లెట్ రైలు ప్రాజెక్టు మొత్తానికి 100 బిలియన్ డాలర్లు ఖర్చు అవుతుందన్న అంచనాలపైనా వెటకారంగా స్పందించారు. "వావ్ చాలా ఆకర్షణీయంగా ఉంది. 700 క్వాడ్రిలియన్ డాలర్లతో ఇది 2400 సంవత్సరంలో పూర్తయ్యేవరకు వేచి ఉండలేను" అని పేర్కొన్నాడు.ప్రముఖ వెంచర్ క్యాపిటలిస్ట్ పాట్రిక్ బ్లూమెంథల్ స్పందిస్తూ.. అధికారులు జబ్బలు చరుచుకోవడంపై మరోసారి ఆలోచిస్తే బాగుంటుందన్నారు. "0.3 మైళ్ల ప్రాజెక్టు కోసం 15 ఏళ్లలో 11.2 బిలియన్ డాలర్లు వెచ్చిస్తే.. ప్రాజెక్టులోని ప్రతీ మైలుకు 36.96 బిలియన్ డాలర్లు ఖర్చవుతుంది" అని ఎక్స్లో వెల్లడించారు.

# ముస్లిం రిజర్వేషన్లపై సీఎం జగన్ తొలి స్పందన

అమరావతి : మైనార్టీ ఓట్లే టార్గెట్ గా వైసీపీ చీఫ్, సీఎం జగన్మోహన్రెడ్డి కీలక ప్రకటన చేశారు. "ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు తొలగిస్తామని హామీ ఇచ్చిన బిజెపితో చంద్రబాబు నాయుడు చేతులు కలిపారు.దీనికి విరుద్ధంగా, మైనారిటీ కమ్యూనిటీ నుండి ఓట్లను పొందే ప్రయత్నంలో, చంద్రబాబు ముస్లింలకు మరింత ద్రోహం చేస్తూ తప్పుడు ప్రేమతో మోసపూరిత చర్యను ఆశ్రయించాడు. నేను ఈ రోజు ధైర్యంగా చెబుతున్నాను.. ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్లు అలాగే ఉండాలి. ఇది నా దృఢమైన వైఖరి! మోడీ ముందు చంద్రబాబుకు ఈ మాట చెప్పే ధైర్యం చేస్తారా? ఎన్డీయే నుంచి వైదొలుగుతారా? ఈ పొత్తు వల్ల ఏం ప్రయోజనం చంద్రబాబూ? అనురాగం అనే నెపం ఎందుకు? మీ సభల్లో ఇలాంటి మోసాన్ని కొనసాగిస్తూ ముస్లిం రిజర్వేషన్లను వ్యతిరేకిస్తున్న ఎన్డీయేతో ఎందుకు పొత్తు పెట్టుకోవాలి?" అని



సీఎం జగన్ చంద్రబాబును నేరుగా ప్రశ్నించారు.అన్ని మతాల్లోనూ బీసీలు, ఓసీలు ఉన్నారనీ..

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# India in Top Gear as it Races to Become World's Biggest Automobile Manufacturer

NEW DELHI (ROYAL JOURNALISM): India has big plans for the future, one of which is to become the world's biggest automobile manufacturer by 2029. Union minister Nitin Gadkari said the rise of India's automobile sector to the numero uno position will coincide with the country's arrival as the world's third biggest economy by 2029.Already, India is the world's third largest car market, behind only China and the US. Today, the share of 'Made in India' cars plying globally is rising. The year 2023 was a special year for the automobile industry, as exports registered a 4 percent growth. Effectively, India's car exports went up to 6,71,384 units in 2023.It is this rising momentum that seems to have convinced the Narendra Modi government that the goal of turning India into the world's biggest automobile manufacturer is well within reach.Last week, Gadkari laid out the basic pillars on which India's auto sector is growing. The Centre's energies are presently focussed on building a world-class road network, shifting to alternative fuels and reducing logistics cost to boost exports.India's desire to emerge as a world leader in alternate and cleaner fuel is particularly noteworthy. The central government is keen to diversify away from fossil fuels, for which the annual cost of importing stands at Rs 16 lakh crore.Gadkari said the government is working on a project with the Indian Oil Corporation in Panipat, where they are using rice straw to make ethanol and bio-bitumen. Prime Minister Narendra Modi had also called on the automobile sector to ensure that there is a made-in-India vehicle running across most of the global markets.He also spoke about the emergence of a neo-middle class, which has just risen out of poverty and is looking to purchase vehicles to fulfil their mobility requirements. The auto sector contributes to 46 percent of manufacturing GDP and 7 percent of national GDP while providing direct employment to about 1.5 million people. Therefore, expanding this sector and making it a dominant player globally is a necessity for a country like India, which is looking to become a developed nation over the next two decades.The prime minister did not speak about increasing India's automobile exports around the world without good reason. The shift in global supply chains, particularly away from China, leaves India in an advantageous position. India's auto sector could unlock $400 billion in incremental revenue by 2035 by focusing on making its exports globally competitive, as per a report released by consulting firm



